పన్నుల చెల్లింపుకు సెలవులు లేవు :ఆర్ఓ గంగిరెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలికకు సంబంధించి ఆస్తి, నీటి పన్నులు చెల్లించేందుకు సెలవు దినాలలో సైతం తమ కార్యాలయంలో అందుబాటులో ఉంటామని మున్సిపల్ ఆర్ఓ గంగిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హెూలి పండుగ నేపథ్యం లో ప్రభుత్వ కార్యాలయాలకు సెలవుదినం అయినప్పటికీ గంగిరెడ్డి తన సిబ్బందితో పన్నుల వసూళ్ల కార్యక్రమంలో నిమగ్నమై ఉండడం కనిపించింది. ఆటోలో మైకు ద్వారా ప్రజలకు అవగా హన కల్పిస్తున్నారు. మున్సిపల్ యంత్రాంగం నేరుగా పన్నుదారులను కలుసుకొని వసూళ్లకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్ఓ గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సెలవు దినాల్లో సైతం ప్రజలు నేరుగా కార్యాలయానికి వచ్చి తమ పన్నులను చెల్లించుకొనే అవకాశం ఉందని గుర్తుచేశారు. ఈ నెల చివరి నాటికి ఎలాంటి అపరాధ రుసుం లేకుం డా తమ పన్నులు చెల్లించుకునే వీలుందని ఆయన పేర్కొన్నారు. సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా పట్టణ సర్వతోముఖాభివృద్ధికి తమవంతు తోడ్పాటు నందించాలని ఆయన పుర ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది చాంద్‌బాష, రామిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ మాజీ సభ్యులు సత్యనారాయణ మృతి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మండల పరిధి లోని పోట్లదుర్తి గ్రామానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యులు సి.సత్యనారాయణ నాయుడు అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందారు. రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్‌నాయుడుకు స్వయాన పినతండ్రి అయిన సత్యనారాయణ నాయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో సన్నిహితంగా ఉండేవారు. ఆ నేపథ్యంలోనే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈయనకు టీటీడీ పాలకమండలిలో అవకాశం కల్పించి గౌరవించారు. అందరితో మంచిగా ఉంటూ ప్రతి ఒక్కరి మన్ననలు పొందిన సత్యనారాయణ నాయుడు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మండలంలోని పలు గ్రామాల ప్రజలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఓ పర్యాయం కాంగ్రెస్ అభ్యర్థిగా ఎర్రగుంట్ల జడ్పీటీసీ స్థానానికి పోటీ చేసి ఓటమి చెందారు. అయినప్పటికీ ప్రజాసేవలో కొనసాగుతూ క్రియాశీలక రాజకీయాలకు మాత్రం దూరంగా ఉంటూ వచ్చారు. ఆరోగ్యం సహకరించకపోవడం కూడా ఓ కారణంగా చెప్పవచ్చు. కాగా సత్యనారాయణ నాయుడు మరణవార్త తెలుసుకున్న పలువురు రాజకీయ, వ్యాపార ప్రముఖులు పోట్లదుర్తి గ్రామానికి వెళ్లి సత్యనారాయణ నాయుడు మృతదేహానికి ఘననివాళులర్పించారు. ఈయన అంత్యక్రియలు గురువారం పోట్లదుర్తిలో ఉదయం జరగనున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

దేశాభివృద్ధిలో మహిళలే కీలకం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని రహ్మాతీయ కన్వెన్షన్ హాల్ నందు జన వికాస్ సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళా ప్రజా సంఘాల ప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా జన వికాస్ కన్వీనర్స్ పి.మన్సూర్ అలీఖాన్, సి.ఎస్ నాసర్ అలీ వ్యవహరించారు. ముఖ్య అతిథులు ఎస్‌బిసీసీ జిల్లా కో ఆర్డినేటర్ కేతుర, డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, టిడిపి నేత అమీర్‌బాబు పాల్గొని మాట్లాడుతూ దేశాభివృద్ధిలో మహిళలే కీలకం అని మహిళలు అన్ని రంగాలలో ముందుండి సమాజానికి సేవలందించి ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బ్యాక్ వార్డ్ క్లాస్సెస్ జిల్లా అధ్యక్షులు పీవీ రమణ, ఎస్ ఎం ల్యాబ్ అధినేత జన వికాస్ కోశాధికారి మస్తాన్ వల్లి, జన వికాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, ఐ.యు.ఎమ్.ఎల్ పార్టీ జిల్లా అధ్యక్షులు అలిషేర్, జన వికాస్ డైరెక్టర్ తారిక్, మైనారిటీ నేత అబ్దుల్ వాజీద్, ఫజల్ సన్మాన గ్రహీతలు సఖి ఫౌండేషన్ ప్రతినిధి రహిమతునిసా, జె.ఎస్వో ప్రతినిధి సువర్ణ, బృందా వృద్ధాశ్రమం ప్రతినిధి సుధారాణి, అనూష తదితరులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఆంజనేయ స్వామి గుడికి రూ.3లక్షల విరాళం అందచేత

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: చెన్నమరాజు పల్లె అమృతనగర్ సమీపంలో మంజునాథ కాలనీ వద్ద ఆంజ నేయ స్వామి గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి రూ.3 లక్షల విరాళాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచ మల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి నీలాపు రం సుబ్బారెడ్డి 5సెంట్ల స్థలం ఉచితంగా ఇచ్చారని, కోట వీధి బాల సుబ్బారెడ్డి రూ.5లక్షల 20వేలతో 17అడుగుల ఎత్తు గల ఆంజ నేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటుచేయడం ఎంతో ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ బ్రహ్మంగారి మఠం మండలంలోని పంచాయతీలలో ఉన్న గ్రామాల వారీగా ఓటర్లను ప్రచారం చేపట్టారు. రేకులకుంట, తోట్లపల్లె, మల్లెపల్లె పంచాయతీల్లో జడ్పీటీసీ ముత్యాల రామగోవిం దారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, సహకార సంఘం చైర్మెన్ సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డిని గెలిపించాలని, డిగ్రీ పాసైన ఓటర్ల తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని అన్నారు. ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి వారి ఆధ్వర్యంలో గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేపట్టడం జరిగిందన్నారు. మండలం లోని ప్రతి వైకాపా, నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని అన్నారు. అందులో భాగంగానే గత 2రోజులుగా గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్, మైదుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భర్త మణ్యం శంకర్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ రాజానాయుడు, మండల ఉపాధ్యక్షురాలు సుహాసినిలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

నిబద్ధత, నిరాడంబరతకు నిలువుటద్దం జె. వెంకటరామిరెడ్డి

27వ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : తాడిత పీడిత శ్రామిక విముక్తి కోసం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సమరశీల పోరాటాలు నిర్వహించిన అవిశ్రాంత పోరాట యోధుడు నిబద్ధత నిరాడంబరతకు నిలువుటద్దం జూటూరు వెంకట్రామిరెడ్డి (జే.వి) అని బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన 27వ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో తొలితరం నాయకుడైన జెవి రెండు పర్యాయాలు సిపిఐ జిల్లా కార్యదర్శిగా, రైతు సంఘం నాయకుడిగా పని చేశారన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, పెట్టి చాకిరి నుండి విముక్తి కోసం సాగిన పోరాటాలలో కీలక భూమిక పోషించారన్నారు. పార్టీపై నిషేధ కాలంలో అజ్ఞాతవాసంలో ఉంటూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. సైద్ధాంతిక శిక్షణా తరగతులు నిర్వహించి సరళమైన భాషలో బోధించి కార్యకర్తల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే వారన్నారు. కార్యకర్తలను అక్కున చేర్చుకొని ప్రజా ఉద్యమాలలో ప్రోత్సహించి నాయకులుగా తీర్చిదిద్దడంలో క్రియాశీల పాత్ర పోషించారన్నారు. ప్రజా ఉద్యమాల నిర్వహణ కోసం ఆర్థిక వనరులను సేకరించడంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు. నిత్య కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమ నీటి వెతలు తీరాలంటే కృష్ణా జలాల మళ్లింపే ఏకైక శరణ్యమని గాలేరు నగరి గండికోట, హంద్రీనీవా, తెలుగు గంగా ప్రాజెక్టుల కోసం సభలు, సమావేశాలు, ధర్నాలు, పికటింగులు, బందుల ద్వారా ప్రజలను ప్రజా ఉద్యమం వైపు నడిపించి పాలక ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. అనుమానాలు, అపోహల మధ్య గండికోట ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా రద్దు చేయాలన్న పాలకుల కుట్రలను చేదిస్తూ ప్రాణాలను పణంగా పెట్టి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996 ఫిబ్రవరి 29న ఆగ మేఘాల మీద వచ్చి శంకుస్థాపన చేయాల్సి వచ్చింది అన్నారు ఆ మరుసటి రోజే నిరాడంబరతకు, నిబద్ధతకు నిలువుటద్దమైన జెవి బ్రెయిన్ స్ట్రోక్ తో కోమాలోకి పోవడం 1996 మార్చి 8 న తుది శ్వాస విడిచారు అన్నారు. మిగులు జలాలపై నిర్మితమవుతున్న రాయలసీమ నీటిపారుదల ప్రాజెక్టుల భవిష్యత్తు ప్రశ్నార్థకం చేస్తూ విజయ్ కుమార్ తీర్పు ఒకవైపు కోర్టులో నడుస్తుండగానే మరోవైపు ఎగువ రాష్ట్రం కర్ణాటక ఎగువ భద్ర నిర్మాణం పేరుతో చేపట్టిన ఎత్తిపోతల పథకానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ హెూదా కల్పించడమే కాకుండా నిధులు కేటాయించడం రాయలసీమ రైతాంగానికి గొడ్డలిపెట్టుగా మారనున్నది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టుల పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీరు సరిగా లేదన్నారు. రాబోయే కాలంలో ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి తాగునీరు నిధులు నికరజలాల కోసం, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సమరసిల పోరాటాలు నిర్వహించడమే జెవికి ఘనమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి బషిరున్నిన, సుబ్రహ్మణ్యం, జి.వేణుగోపాల్, కేసి బాదుల్లా, గంగాసురేష్, టి.మనోహర్ రెడ్డి, కే. మునయ్య, అంకుశం, జి.వలరాజు, బ్రహ్మం, మైనుద్దీన్, నాగరాజు, ఆర్.బాబు, అయ్యవారమ్మ సుభాషిని, కొండమ్మ, అశోక్, చంద్ర శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

17 న చలో విజయవాడను జయప్రదం చేయండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆశా, మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈనెల 14వ తేదీ నుండి జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చేందుకు మార్చి 17 న చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం వాచ్మెన్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేణుగోపాల్ మాట్లాడుతూ ఆశా,మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 26వేల రూ కనీస వేతనంకు పెంచి జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్న ఉద్యోగ భద్రత కల్పించకపోవడం బాధాకరంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరముల నుండి 62 సంవత్సరములకు పెంచాలన్నారు. ఆశాకార్యకర్తలకు పేస్ రికగ్నేషన్, సచివాలయాలకు బదలాయింపు ఉపసంహరించుకోవాలని కోరారు. ఆశా,మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులగా గుర్తించి కనీస వేతనం సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం 26 వేల రూపాయలు ఇచ్చి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్నకరోనా ప్రత్యేక అలవెన్స్ 6000 రూపాయలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు,రిటైర్మెంట్ అగునాటికి వచ్చి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. జగనన్న గోరుముద్దకు ఇష్టాను సారంగా మెనూను మార్చుకుండా ధరలకు అనుగొనంగా మెస్ జార్జీలు పెంచాలని కోరారు. ఏఎన్ఎం గా ఉత్తీర్ణత పొంది ఆశాలుగా పని చేస్తున్న వారికి ఏఎన్ఎం ఉద్యోగాలలో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలి. ఆశా రికార్డులను, మధ్యాహ్న భోజన పథకానికి నాన్న మీద సన్నబియ్యం గ్యాస్ ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సుభాషిని, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కల్పన, అయ్యావారమ్మ నగర కార్యదర్శి శాంతి, జిల్లా ఉపాధ్యక్షురాలు కొండమ్మ, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మేరీ, జిల్లా ఉపాధ్యక్షురాలు కామాక్షి,పార్వతి పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మనదేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కొనియాడదగినదని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయిశ్రీనివాస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సంధర్భంగా కడపలోని విద్యామందిర్ హైస్కూల్ నందు ఎస్టీయు జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మగా, సోదరిగా, భార్యగా మహిళలు చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. పిల్లల పెంపకంలో, విధి నిర్వహణలోనే కాక సమాజసేవలో నేటి మహిళలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాజకీయాలలో మహిళలు చైతన్య వంతులైనపుడే దేశం ప్రగతిపథంలో పయనించ గలదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ,నేటికీ మహిళలంటే చిన్నచూపు చూడటం దారుణమన్నారు. రాజకీయాలలో మహిళలను వెనుకకు నెట్టి, వారి స్థానాలలో వారి సమీప బంధువులు పెత్తనం చెలాయించే ఆనవాయితీకి స్వస్తి పలకాలన్నారు. పాఠశాలల యందు మహిళా ఉపాధ్యాయుల కోసం పాఠశాలల్లో ప్రత్యేక వసతులు కల్పించవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయినులు, మహిళామణులను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు బాలగంగిరెడ్డి, ఇలియాస్ భాష, రమణారెడ్డి, చెన్నకేశవరెడ్డి, శంకరయ్యతో పాటు ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

మహిళలు సాధికారత సాధించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: మహిళలందరూ సాధికారత సాధించాలని ప్రధానోపాధ్యాయురాలు ఖాజాపర్వీన్ అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పర్వీన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలల్లో ముందుండాలన్నారు. దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులు కూడా ఎంతో ఓపిక సహనంతో ఇలాంటి పిల్లల్ని చూసుకుంటున్నారని తెలిపారు. ఐఆర్‌టిఇ యశోద మాట్లాడుతూ పూర్తి వైకల్యంతో బాధపడుతున్న టు వంటి చిన్నారుల తల్లులు ఎంతో సేవ చేస్తున్నారు. ఈ సందర్భంగా షైక్ అయేషా, షైక్ అఫ్రిన్ , సుజాతలను ఘనంగా సన్మానించారు. భవిత కేంద్రంలో పనిచేస్తున్నటువంటి సిజీవి సుజాతకు సంఘమిత్ర సిరాజుద్దీన్ ఈ సందర్భంగా 5000 రూపాయలు ఆర్థికసాయం అందించారు. ఈ మొత్తాన్ని సూర్యకుమారి చేతుల మీదుగా సుజాతకి అందజేశారు. అదేవిధంగా భవిత కేంద్రానికి ఫిజియోథెరపీ మెటీరియల్ కొనుగోలు కోసం బెంగళూరుకు చెంది నటువంటి భాగ్యలక్ష్మి విజయ్ దంపతులు పదివేల రూపాయలను ఆర్థికసాయం అందించారు. దాతల సహకారం మరువలేనిది. భవిత కేంద్రంలో ఉన్నటువంటి చిన్నారులకు కావలసిన సౌకర్యాలు కోసం ముందుకు వచ్చి సహాయం అందిస్తునటువంటి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళలకు సన్మానం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఘనంగా సన్మానం చేశారు.అనంతరం కేక్ కట్ చేసి మహిళలు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉంది. ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితు రాలిగా మహిళలు పురుషుల జీవితంలో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారు. సావిత్రిబాయి పూలే మహిళలకు నిదర్శనమని ఆమె జీవితం స్ఫూర్తి దాయకం అన్నారు.ఈ కార్యాక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు ,రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనపాల జగన్,క్లస్టర్ ఇంచార్జి ఆకుల కృష్ణయ్య, టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ధనపాల రవి ,కుర్రా రాధా కృష్ణ,పాశం మారుతి,చిన్నా,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ, టీడీపీ దొందు దొందే..

స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సోమలరాజు జనార్ధనరాజు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : డిగ్రీలు పూర్తి చేసి ఉద్యోగం కోసం ఉద్యోగం కోసం సతమతమవుతున్న నిరుద్యోగులను టిడిపి వైసిపి పార్టీలు నిరుద్యోగ యువతను మోసం చేసినాయని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సోముల రాజు జనార్ధన రాజు అన్నారు. బుధవా రం కడప వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇరు పార్టీల నాయకులు రాజకీయ స్వార్థాల కోసం రాజకీయ నాయకులకు పదవుల కోసం ప్రాకులాడుతారని, ఇటువంటి వారికి బుద్ధి చెప్పాలంటే, శాసనమండలిలో గొంతు విప్పి మాట్లాడాలంటే, పార్టీలకు అతీతంగా పోటీ చేస్తున్న రాయలసీమ పట్టభద్రుల స్వతంత్ర అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం బాబు వస్తే జాబు వస్తుందని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని, ప్రస్తుతం అధికారంలో వున్న జగన్మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఇంతవరకు ఎటువంటి జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. ఉద్యోగస్తులకు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం గురించి కృషి చేస్తామన్నారు, కానీ యింతవరకు చేయలేదన్నారు. స్వాతంత్ర్య అభ్యర్థి అయిన నాకు ఎమ్మెల్సి గా అవకాశం కల్పిస్తే రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను ఇంకా అవసరమైన పోస్టులను మంజూరు చేసి యూపీఎస్సీ తరహాలో ప్రతి సంవత్సరం ఉద్యోగ నియామకాలు చేపట్టే విధంగా కృషి చేస్తానన్నారు. యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ఉన్నత విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహనలు కల్పించి జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడం కొరకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల పెన్షనర్ల సచివాలయ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగులను సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతాను అన్నారు. సమాజానికి సేవ చేసే మాలాంటి వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలని ఆయన కోరారు.

నూతన పైప్ లైన్ నిర్మాణం

విశాలాంధ్ర-రామాపురం : రామాపురం మండలం నల్లగుట్టపల్లె బిసి కాలనీకి చెందిన బత్తల సుబ్బరాయుడు కుమారుడు శ్రీనివాసులు (మిలటరీ) వివాహ వేడుకల్లో ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మాసన వెంకటరమణ వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రెటరీ సూరం వెంకట సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి, సత్యాయాదవ్, శ్రీధర్ రెడ్డి, చెన్నారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేసిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-సిద్దవటం : రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి అసెంబ్లీ అభ్యర్థి బత్యాల చెంగ్రాయుడు ఆదేశాల మేరకు సిద్ధవటం మండలం నందు మాచుపల్లి, సిద్ధవ టం గ్రామాల్లో ఇవాళ మండల టిడిపి శ్రేణులు ఇంటి ఇంటికి తిరుగుతూ టిడిపి పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డి కి మద్దతు ఇవ్వలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి దారపునేని దశరథ నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, టిడిపి రాష్ట్ర బిసి సెల్ నేత కాదే శ్రీనివాసుల నాయుడు, సిద్ధవటం టిడిపి నేత అధికారి వెంకటసుబ్బయ్య, పార్లమెంటరీ బిసి సెల్ ఉపాధ్యక్షులు కేతిబోయిన రాజశేఖర్, మాచిపల్లి టిడిపి నేతలు పిచ్చి రెడ్డి, శేఖర్ రెడ్డి, చిన్న సుబ్బారాయుడు, రమణరెడ్డి, అధికార ప్రతినిధి కథితం రామ్మోహన్ నాయుడు, ఆడిటర్ పుత్తా శివానంద తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కడప క్రైం : మహిళ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నపుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందు తుందని జిల్లా ఎస్పీ అన్బురాజన్ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పోలీస్ సంక్షేమ వైద్యశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్.పి ప్రారంభించి మాట్లాడుతూ మహిళా సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, తరచుగా వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఉండాలని సూచించారు. ఆరోగ్యపరమైన ఇబ్బందులను ముందే గుర్తించి సకాలంలో చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా కావాలని ఆకాంక్షించారు. ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రతి మహిళ తగినంత శ్రద్ధ వహించాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగా, ధ్యానం వంటివి చేయాలని సూచించారు. వైద్య శిబిరంలో డా.మమతేశ్వరి జంగా (గైనకాలజిస్ట్), డా.పావని (డెర్మటాలజిస్ట్), డా.రేఖ రావు (గైనకాలజిస్ట్), డా.హిమ బిందు (గైనకాలజిస్ట్), డా.శ్రీ మాధుర్య (జెనరల్ మెడిసిన్) లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి పూజిత నీలం, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, పోలీస్ యూనిట్ వైద్యులు డా. పి.మేరీ సుజాత, ఏ.ఓ జ్యోతి, ఏ.ఆర్ డి.ఎస్.పి రమణయ్య, ఆర్.ఐ లు వీరేష్, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ లు, మహిళా పోలీసు సిబ్బంది, గ్రామ, వార్డు మహిళా పోలీసులు, మహిళా హెూమ్ గార్డులు పాల్గొన్నారు.

'స్ఫూర్తి' షార్ట్ ఫిలిం ఆవిష్కరించిన ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : 'స్ఫూర్తి' పేరుతో మహిళల భద్రతకు పోలీస్ శాఖ కృషి చేస్తున్న తీరును కళ్ళకు కడుతూ యువ దర్శకుడు బాల ఆధ్వర్యంలో రూపొందించిన షార్ట్ ఫిలిం ను జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆవిష్కరించారు. బుధవారం నగరంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ ఔత్సాహిక యువకులు రూపొందించిన షార్ట్ ఫిలింను తిలకించి సందేశాత్మకంగా ఉందన్నారు. షార్ట్ ఫిలిం టీమ్ ను జిల్లా ఎస్.పి అభినందించారు. కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి పూజిత నీలం, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఏ.ఆర్ డి.ఎస్.పి రమణయ్య, 'దిశ' డి.ఎస్.పి ఆర్.వాసుదేవన్, కడప డి.ఎస్.పి బి.వెంకట శివారెడ్డి, ఆర్.ఐ లు వీరేష్, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐలు పాల్గొన్నారు.

మద్యపాన నిషేదాన్ని అమలు చేయాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఆంధ్రప్రదేశ్‌లో తక్షణమే మద్య పాన నిషేదాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి ప్రతినిధి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఉర్దూ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయురాలు ఖాజా పర్వీన్‌తో పాటు యశోద, భారతి, షకీలా, నాగరత్నమ్మ మహిళలను కాంగ్రెస్ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత మహిళా దినం లక్ష్యమన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆది నుంచి మహిళా సాధికారతకి పెద్దపీత వేస్తూ వచ్చిందన్నారు. అనిబిసెంటు, సరోజినీనాయుడు, ఇందిరాగాంధీ, సోనియాగాంధీ ఎఐసిసి అధ్యక్షులుగా పదవులు అలంకరించారన్నారు. ప్రతిభాపా టిల్ రాష్ట్రపతిగా, ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా లోక్‌సభ స్పీకరుగా మీరాకుమారి మహిళామణులు అత్యున్నత పదవులు అలంకరించారన్నారు. కేంద్రం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళల రాజకీయ, సాంఘిక, ఆర్థిక సాధికారత కోసం డ్వాక్రా సంఘాలు స్థాపించారన్నారు. పావలా వడ్డీ రుణాలు, వడ్డీలేని రుణాలు, స్త్రీనిధి స్థానిక సంస్థలల్లో విద్య, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు, బంగారు తల్లి, అమ్మనేస్తం, అభయ హస్తం తదితర పథకాలు కాంగ్రెస్ హయాంలో ప్రవేశపెట్టిన విషయాన్ని తులసిరెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతోందన్నారు. మహిళల పుస్తెలు తెగుతున్నాయన్నారు. తాళిబొట్టు సైతం తాకట్టుపెట్టే దుస్థితి ఏర్పడటం అత్యంత బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా మద్యపాన నిషేదాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే జగన్ చరిత్రహీనులుగా మిగిలిపోతారని విమర్శించారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేలు మాజీ శాసనసభ సభ్యురాలు విజయమ్మ, యువ నేత రితీష్ రెడ్డి ఆదేశాలు మేరకు బద్వేలు మున్సిపాలిటీ పరిధి లోని వెంకటయ్య నగర్‌శాస్త్రి నగర్ వెంగమాంబ నగర్‌లో పట్టభద్రులను టీచర్ల దగ్గరకు వెళ్లి కరపత్రాన్ని అందించి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల తెలుగుదేశంపార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డికి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా క్లస్టర్ ఇంచార్జ్ మహబూబ్ భాష, బిగ్‌బాస్, యూనిట్ ఇంచార్జ్ జహంగీర్ భాష వారి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ అధ్యక్షులు గుర్రం పాటి వెంగల్‌రెడ్డి, మిత్తి కాయల రమణ, సమ్మెట అనిల్, సీనియర్ నాయకులు హుస్సేన్ పీరా, భాష, సీనియర్ నాయకులు నాగభూషణం, మస్తాన్, హుస్సేన్, హబీబ్, కంభం శివానందరెడ్డి, రఫీ, తేజ, నాని, కార్యకర్తలు, నాయకులతో కలసి ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. రామగోపాల్ రెడ్డిని గెలిపిస్తే ఒక ఉత్తమ వ్యక్తికి ఓటు వేశామని గర్వంగా ప్రతి ఒక్క ఓటరు చెప్పుకునే విధంగా మండలిలో ఆయన పనితీరు ఉంటుందని, మొదటి ప్రాధాన్యత ఓటు రామగోపాల్ రెడ్డికి వేయాలని కోరారు.

బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : భారతదేశపు ప్రధాని బాబు జగజీవరావు జయంతి నాటికి పోరుమామిళ్ల పట్టణంలో ఆయన విగ్రహం ఏర్పాటుకు స్థలం ఏర్పాటు చేయుటకు అధికారులు ప్రజాప్రతిని సహకరించాలని జగజ్జీవన్ ఆశ సాధన సమితి అధ్యక్షులు సగిలిజాక కోరారు. బుధవారం పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ ఆశయశోధన సమితి సమావేశం జరిగింది. జాకోబ్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలే అక్కడక్కడ ఉన్నాయని దళితుడైన బాబు జగ్జీవన్ విగ్రహం లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ముండ్లపాటి పిచ్చయ్య, రాయప్ప, సింహ రాయలు, జయపాల్, మరిదాస్, పోరుమామిళ్ల జాకప్, ప్రకాశం, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



రాయల్టీపై పోరాటం
సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రప్రభుత్వం నాపరాయి పరిశ్రమకు శాపంగా మార్చిన రాయల్టీ వ్యవహారంపై తమ పార్టీ అలుపెరుగని పోరాటం కొనసాగిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర స్పష్టం చేశారు. బుధవారం పార్టీ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ వేలాది మంది ఆధారపడి జీవిస్తున్న పరిశ్రమ మూతపడేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన దుయ్యపట్టారు. నాపరాయి గనుల యజమానులు, పాలీషింగ్ యూనిట్ల కార్మికులు సంఘటితమై పోరాడితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభించదని ఆయన గుర్తుచేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎంవి సుబ్బారెడ్డి, చాంద్‌బాష, వలరాజు, యోహాను తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సీపీఐ స్థానిక కడప రోడ్డులోని మార్కెట్‌యార్డు ప్రాంగణంలో నాపరాయి పరిశ్రమకు సంబంధించిన రాయల్టీ వ్యవహారంపై సమావేశానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

ఆ మేరకు పార్టీ యంత్రాంగం ఏర్పాట్లు చేసుకుంది. అయితే అకస్మాత్తుగా స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి అదే సమయానికి తన కార్యాలయం వద్దకు రావాలని గనుల, పాలీషింగ్ యూనిట్ల యజమానులు, కార్మికులు, ట్రాక్టర్ల యజమానులకు సందేశం పంపడంతో వారంతా అటు వెళ్లడం జరిగింది. ఈ నేపథ్యంలో సీపీఐ తలపెట్టిన కార్యక్రమానికి అవరోధం ఏర్పడింది.

ప్రజా సంక్షేమం జగనన్న ధ్యేయం: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని వైఎస్సార్ ఆడిటోరియంలో గృహసారధులు, సచివాలయ కన్వీనర్లకు ఏర్పాటు చేసిన మండలస్థాయి శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఈ మూడున్నరేళ్ల కు పైగా వైసీపీ ప్రభుత్వం అందించిన సుపరిపాలన పట్ల ప్రజలు హర్షంవ్యక్తంచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమానస్థాయిలో సంక్షేమ ఫలాలు అందించడంతో ఎక్కడా వ్యతిరేకరాలేదన్నారు. మళ్లీ మళ్లీ వైసీపీకి పట్టం కట్టాలన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారన్నారు. జగన్ పాలనకు నవరత్నాలు ఎనలేని కీర్తితెచ్చిపెట్టాయన్నారు. అర్హులందరికీ నవరత్నాలు అందించడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్‌కు విశేష ఆదరణ లభిస్తోందన్నారు. జగనన్న సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు గృహసారధులు, కన్వీనర్లు కృషి చేయాలని కోరారు.

కల్యాణమిత్ర పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక వైఎస్సార్ ఆడిటోరియం నందు బుధవారం ఆంధ్ర యూనివర్సిటీ డీన్ చెన్నారెడ్డి గారు రచించిన కళ్యాణ మిత్ర పుస్తకాన్ని కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరించారు. అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ కల్యాణమిత్ర పేరిట పుస్తకం రచించడం అభినందనీయమన్నారు. రచయిత చెన్నారెడ్డి ముమ్ముందు మరెన్నో గ్రంధాలు దేశానికి ఉపయోగపడే విధంగా రచించాలని కోరారు. ఆయన రచనలకు చెన్నారెడ్డిని కార్యక్రమం లో మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్ గారు, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి,రాష్ట్ర నూర్ బాషా సంఘం నాయకులు రసూల్, వైస్ చైర్మెన్ హాఫీజ్, కౌన్సిలర్‌లు పార్నపల్లి కిషోర్, కో ఆప్షన్ మెంబరు చంద్రమౌళి,వైకాపా నాయకులు చంద్రమౌళి, దానియల్, రాజేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా పెయింటింగ్ పనులు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలకు కల్యాణ వేదిక ముస్తాబుచేసేందుకు టీటీడీ అధికారులు మల్టీకలర్‌ఫుల్ ఆయిల్ పెయింటింగ్‌ను కల్యాణ వేదిక వద్ద కల్యాణ మండపానికి 8 రూములకు, వాల్స్‌కు సైడ్ వాల్స్‌కు అత్యంత నాణ్యమైన పెయింట్‌తో ఆయిల్ పెయింట్ వేస్తున్నారు. ఈ పెయింటింగ్ కాంట్రాక్టర్ దగ్గరుండి నాణ్యత లోపించకుండా పెయింట్‌వేస్తు న్నారు. ఈ పెయింటింగ్‌ను టీటీడీ అధికారులు సీఈ నాగేశ్వర రావు, డీఈ రామ్మూర్తి, ఏఈ అమరనాథరెడ్డి, కాంట్రాక్టర్ హరి, పెద్ద ఎత్తున టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర - వల్లూరు : పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ శాసనమండలి ఎన్నికల్లో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని వల్లూరు మండలం టిడిపి మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం వల్లూరు మండలంలోని తప్పెట్ల పంచాయతీలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి దర్శ వెంకట సుబ్బరాయుడు, హరినాథ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక బిఎస్ఎన్ఎల్ ప్రాంగణంలో బుధవారం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైయస్సార్‌సీపి జిల్లా యువజన కార్యదర్శి దేరంగుల ప్రశాంత్ కుమార్ జన్మదిన పురస్కరించుకుని పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ యువకులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అలవరచుకోవాలన్నారు. కార్యక్రమంలో రాజా, చంద్ర, మురళి, సూర్యనారాయణ శ్రీనివాసులు మోట రాజశేఖర్ పాల్గొన్నారు.

భూమిరెడ్డిని గెలిపిద్దాం
పట్టభద్రులకు 'భూపేష్' పిలుపు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమం డలి ఎన్నికలలో టీడీపీ పక్షాన బరిలో ఉన్న భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డిని గెలిపించడం ద్వారా మండలిలో సీమవాణిని వినిపించేలా తోడ్పాటు నందించాలని జమ్మల మడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పట్టభద్రులకు పిలుపునిచ్చారు. బుధవారం పురపాలిక పరిధిలోని వేంపల్లి రోడ్డు, మహాత్మానగర్ ప్రాంతాలలో ఆయన ఓటర్లను నేరుగా కలుసుకొని ఈ నెల 13వ తేదీ జరిగే పోలింగ్‌లో మొదటి ప్రాధాన్యత ఓటును భూమిరెడ్డికి వేయాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన ఇళ్ల వద్ద లేని ఓటర్లతో చరవాణి ద్వారా సంభాషించి ఓట్లు వేయాలని కోరడం గమనార్హం. సమాజంలోని యువత ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే దిశగా భూమిరెడ్డి గట్టి కృషి చేస్తారని భూపేష్ గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిశీలకులు పోతుల అన్నవరం, పార్టీ పరిశీలకులు మద్దూరి రామకృష్ణతో పాటు స్థానిక శ్రేణులు పాల్గొన్నారు.

వివిధ రంగాల మహిళలకు సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెకొండు సంపత్ సీజేపీ ఫౌండేషన్ చైతల్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రేమలయం నిరాశ్రయుల వసతి గృహంలో వివిధ రంగాలలో విద్యారంగం... శ్రీమతి సీహెచ్ జ్యోతిర్మయి గురుకుల పాఠశాల ఇంచార్జి, వైద్య రంగం డాక్టర్ అవ్వారు శిరీష, పోలీస్ వ్యవస్థ శిరీష తాలూకా స్టేషన్ కానిస్టేబుల్, సామజిక సేవ కొమ్మాలపాటి లావణ్య, సారెడ్డి చైతల్య, రామాలక్షిలను శాలువా మెమెంటో సర్టిఫికెట్‌లతో కడప డిప్యూటీ మేయర్ నిత్యనంద రెడ్డి, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ లేనిదే సృష్టి లేదు నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో విజయవంతంగా రాణిస్తున్నారని తల్లిగా, చెల్లిగా, భార్యగా, గృహిణిగా, ఉద్యోగిగా అన్ని బాధ్యతలు తానే అన్ని అయిన స్త్రీ మూర్తులను సత్కరించడం గౌరవించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్సి సెల్ వినోద్, రాజశేఖర్, సునీల్, మనోజ్, పాల్గొన్నారు.

టిడిపితోనే మహిళా సాధికారికత

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం ప్రభుత్వంతోనే మహిళల కు సాధికారత అభివృద్ధి సాధ్యమైందని చంద్రబాబు నాయుడు అన్నా రు. బుధవారం మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కడప రహమతియ ఫంక్షన్ హాల్‌లో మహిళలతో ఆయన మాట్లాడారు మహిళలకు వారి అభివృద్ధికి ఇంకా ఏం చేయాలో వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి కృషి చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని, డ్వాక్రా మహిళల కు గ్రూపులు ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేసింది అన్నారు. డ్వాక్రా బజార్లో స్టాల్స్ ఏర్పాటు చేసి వారికి చేయూత ఇచ్చిందన్నారు. నేటి జగన్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని, ఆనాడు మహిళల రక్షణకు టిడిపి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టేమన్నారు మహిళలకు సమాజంలో గౌరవం తీసుకొచ్చిన ఘనత తమ దేనని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీల కోసం పౌష్టికాహారం అందజేశా మని, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలను ఏర్పాటు చేశామని చెప్పుకుచ్చారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా టిడిపి నాయకులు మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 49వ డివి జన్ కార్పొరేటర్ ఉమాదేవి, నగర మహిళా అధ్యక్షురాలు సునీత, ప్రధాన కార్య దర్శి పార్వతి, మహిళ నాయకురాలు రామసుబ్బమ్మ, స్వర్ణలత, నిర్మల, నాయ కులు అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి, శివకొండ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, కొండా సుబ్బయ్య, ఓబుల్ రెడ్డి, జయ కుమార్, కొమ్మలపాటి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సృష్టికి మూలం అమ్మ: సీఐ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : సృష్టికి మూలం అమ్మ అని బ్రహ్మ కూడా పుట్టాలంటే అమ్మ ఉండాలని అందుకు నిదర్శనం ఈ మహిళా లోకమని ఒంటిమిట్ట సీఐ పురుషోత్తమ రాజు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సీఐ పురుషోత్తమరాజు స్థానిక ఎస్ఐ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలకు మహిళా ఏఎన్ఎంలు, మహిళా ఆశ కార్యకర్తలు, మహిళ అంగన్‌వాడీ టీచర్లు, మహిళా పోలీసులకు సర్కిల్ కార్యాల యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానించారు. అలాగే చిన్న పిల్లలను కూడా తీసుకువచ్చి ఆటల పోటీలు, పరుగు పందేలు నిర్వహించి పురవీధుల గుండా మహిళాలోకం వర్ధిల్లాలని సృష్టికి మూలం మహిళలే అంటూ నాలుగు మాడవీధులలో పెద్ద ఎత్తున మహిళలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రెడ్డి, సుబ్బరాయుడు, మహిళా పోలీసులు జయరాణి, హెూంగార్డు బలరాం, పోలీసు సిబ్బంది పెద్ద ఎత్తున మహిళలు, చిన్నపిల్లలు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గీతాంజలి హైస్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో అనేక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు కరస్పాండెంట్ శివరామిరెడ్డి తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో పనిచేస్తున్న మహిళా టీచర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహిళలు అందిస్తున్న సేవలు మరువలేం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలోని ట్రంక్ రోడ్‌లో ఉన్న మౌలానా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పుర స్కరించుకొని సేవలందిస్తున్న మిత్ర ఫౌండేషన్ చైర్మన్ వై.నీరజ, 29వ డివిజన్ సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ వాణి భ్రమరాంబలకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుంటు, ప్రపంచాన్నే జయిస్తున్నారు. మిత్ర ఫౌండేషన్ చైర్మన్‌గా నీరజ పేద ప్రజలకు, ఆశ్రమాలకు సామాజిక సేవలు అందిస్తున్నందుకు వారికి ప్రశంసిస్తూ, అలాగే సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీగా వాణి భ్రమరాంబ సేవలు ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ భరత్ కుమార్ రెడ్డి, ప్రముఖులు ముజీబ్, ఆసిఫ్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుదాం

విశాలాంధ్ర-పులివెందుల: ఆకాశమే హద్దుగా అన్ని రంగాలలో దూసుకెళుతున్న మహిళామణులందరిలో ఆత్మస్థైర్యాన్ని నింపుదామని పులివెందుల చైల్డ్‌లైన్ సబ్‌సెంటరు సిబ్బంది పిలుపునిచ్చారు. పులివెందుల నియోజ కవర్గం సింహాద్రిపురం మండలం నిడెల్ల సమీపంలోని కస్తూర్బాగాంధీ గురుకుల విద్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైల్డ్ లైన్ సబ్ సెంటర్ సభ్యులు మాట్లాడు తూ స్త్రీ లేకపోతే జననం లేదు. గమనం లేదు, సృష్టిలో జీవం లేదు. అస లు సృష్టేలేదని తెలిపారు. మనకున్న అవకాశాలన్నింటిని వినియోగించు కుంటూ మహిళలు ప్రతి రంగాల్లోనూ అత్యున్నత శిఖరాలను అధిరోహించిలని కోరారు. మహిళలు ఆత్మగౌరవం తో స్వశక్తితో తమ ఆర్థిక అవసరలను తామే తీర్చుకోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలు వారు స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకుని స్త్రీశక్తి ఏమిటో ప్రపంచానికి తెలియజేస్తున్నారని తెలిపారు. ముమ్మందు కూడా మహిళలు మరింత ప్రగతి సాధించాలని కోరారు. కార్యక్రమములో జోసఫ్,భవాని, మంజులవాణి, పుష్పరాజు, సునిత, పాల్గొన్నారు.

ఆసుపత్రిలో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో బుధవారం అంత ర్జాతీయ మహిళా దినోత్స వం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కేక్ లు కట్ చేసు కుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు ఇన్ ఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి, వైద్యులు దివ్య శ్రీ, హిమబిందు, నర్సింగ్ సూపరింటెండెంట్ కుముదవల్లి ఆధ్వర్యంలో స్టాఫ్ నర్సలకు, శానిటరీ వర్కర్, సెక్యూరిటీ, ల్యాబ్ టెక్నీషియన్, కౌన్సి లర్‌లకు,అన్ని విభాగాల మహిళా సిబ్బందిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్లను సత్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: మహిళా దినోత్సవాన్ని పుర స్కరిం చుకొని మున్సిపల్ చైర్మె న్ భీమునిపల్లె లక్ష్మి దేవి, మహిళా కౌన్సిల ర్లను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా స్థానిక మున్సిపల్ సమావేశ భవణం నందు చైర్‌పర్సన్, మహిళా కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించిన అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రేమ, సహణం, త్యాగం కలిపితే స్త్రీ మూర్తి అని కొనిఆడారు. స్త్రీల గొప్పదనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రవీంద్రారెడ్డి గెలుపు చారిత్రక అవసరం: వైసీపీ

విశాలాంధ్ర-లింగాల: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపు చారిత్రక అవసరమని ఆ పార్టీ సీనియర్ నేత అంబక పల్లె బాబురెడ్డి పేర్కొన్నారు. శాసన మండలి ఎన్నికల కార్యక్రమంలో భాగంగా బుధువారం లింగాల మండలంలోని కోమన్నూతల గ్రామంలో ఆయన రవీంద్రా రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. వెన్నపూస రవీంద్రారెడ్డి కేటాయించిన మూడవ నెంబర్ లో మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించవలసినదిగా ఆయన విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో లింగాల మండల వైఎస్ఆర్సిపి నాయకులు కర్ణ రమేష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల యూత్ కన్వీనర్ అలవలపాటి మనోహర్ రెడ్డి, కడప పార్లమెంటు సెక్రటరీ సారెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, లోపట్నూతల నాగభూషన్ రెడ్డి, రామాట్లపల్లి జగన్మోహన్ రెడ్డి, అంకె వానిపల్లి భాస్కర్ రెడ్డి, ఎగువపల్లి గంగాధర్‌రెడ్డి,పెద్దకుడాల శ్రీనివాసరెడ్డి, కోమన్నూ తల గ్రామ నాయకులు పుల్లారెడ్డి,హేమాపతి రెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

హోరా హోరీగా ఎమ్మెల్సీ ఎన్నికల పోరు

విశాలాంధ్ర-కొండాపురం: ఈనెల 13వ తేదీన జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు హెూరాహెూరీగా తలపడుతున్నాయి. మండల వ్యాప్తంగా ఇరు పార్టీ నాయకులు ప్రచారాలతో దూసుకెళ్తున్నారు. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి వెన్నపూస రవీంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ నుండి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. 2017లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ తరఫున వెన్నపూస గోపాల్ రెడ్డి విజయం సాధించారు. అప్పట్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటికి వైకాపా తరపున గెలిచిన గోపాల్ రెడ్డి కుమారుడు వెన్నపూస రవీంద్రారెడ్డి ప్రస్తుతం పోటీ చేస్తున్నారు. ఆయన ముఖ్యంగా ఆర్థిక, అంగబలంతో పార్టీ అధికారంలో ఉండటంతో గెలుపు ధీమాలో ఉన్నారు. ఇంకో వైపు తెలుగు దేశం అభ్యర్థి నిరుద్యోగ యువత, విద్యావంతులు ప్రభుత్వంపైన తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని వారంతా తమకే ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వారికి అండగా ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇంకో వైపు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో కొండాపురం మండలం మచ్చుమర్రి గ్రామా నికి చెందిన చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఈయన గత సంవత్సరం నుండి వ్యూహాత్మకంగా ఉపాధ్యాయ సంఘాలతో కలిసి సమస్యలపై ప్రభుత్వంను ప్రశ్నిస్తూ వారికి అండగా నిలిచారు. ఆర్థిక, అంగబలం పుష్కలంగా ఉండ టంతో వైకాపా అభ్యర్థి రామచంద్రారెడ్డితో నువ్వా-నేనా అన్నట్లు ముందుకు వెళ్తున్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో హెూచిమిన్ భవన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సమావేశంలో మహిళలు మహిళా కార్మికులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బషీరున్నీసా మాట్లాడుతూ మహిళా దినోత్సవం మహిళల హక్కుల కోసం సమాన పనికి సమాన వేతనం కోసం క్లారా జట్కిన్ పోరాడిన దినం మహిళలు వంటింటి నుండి మొదలుకొని ఆకాశంలో ప్రయాణం చేసే దానికి కూడా సాహసం చేస్తున్నారు స్త్రీ లేకపోతే జననం లేదు స్త్రీ లేకపోతే గమనం లేదు స్త్రీ లేకపోతే సృష్టి లేదు అలాంటిది స్త్రీకి ఈ దురాశ ప్రపంచం అధోగతి పాలు చేస్తున్నదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని తన పిల్లలను ఉన్నత చదువులను పంపిస్తే విద్యా విధానం వైఫల్యం కారణంగా వైద్య విద్యార్థులు ఆత్మహత్యలు పాల్పడుతున్నారని ప్రీతి లాంటి అనేక సంఘటనలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ పేరుతో పోటీపడుతూ ధరలు పెంచి పోషిస్తుంటే ఆ భారమంతా మహిళలపై పడుతున్నది ప్రభుత్వం మద్యాన్ని పెంచి పోషిస్తుంటే విద్యార్థుల మొదలుకొని వృద్ధురాల కొరకు త్రాగుడకు బానిస అవుతున్నారని చిన్నపిల్లలు అని తేడా అనుకుంటే మద్యం మత్తులో లైంగిక దాడులు చేసే చంపడం చేస్తున్నారని చట్టాలు నాయకుల కు చుట్టాలు అవుతున్నారన్నారు. వీటన్నింటికీ ఎదుర్కోవడం మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలని మహిళా సమాఖ్య కోరుతున్నామన్నారు.

సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం అని ..స్వేచ్ఛాయుత సమాజం లో స్వేచ్ఛగా మహిళలు అడుగులేసినపుడే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సమాచార పౌర సంబంధాల శాఖ ఏడి పి.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడప కలెక్టరేట్ లోని జిల్లా సమాచార పౌరసంభందాల శాఖ కార్యాలయంలో ఏడి పి.వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏడి పి.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు తొలి గురువు మహిళ అని చెప్పవచ్చన్నారు. మహిళలు "ఉద్యోగ రీత్యా ఏ రంగంలో ఉన్నా... కుటుంబ భాధ్యతను మాత్రం మరవదు" అదే మహిళ యొక్క గొప్పతనం అన్నారు. మహిళ సాధికారిక సాధన దిశగా మహిళలు ముందడుగు వేయాలన్నారు. జిల్లా సహకార శిక్షణాధికారి గుర్రప్ప మాట్లాడుతూ నారీ శక్తికి నిదర్శనంగా మన దేశం ప్రపంచ దేశాల్లో ఎంతో గౌరవాన్ని అందుకుంటోందన్నారు. ఈ వేడుకల్లో భాగంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలతో పాటు వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాచార పర్యవేక్షక ఇంజనీరు శ్రీనివాసరావు, ఏపిఆర్వో సునీల్ సాగర్, ఏవీఎస్ నాగయ్య మాట్లాడుతూ బ్రతుకు బండిలో స్త్రీ ఒక చక్రం అయితే.. మరో చక్రం పురుషుడు అన్నారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది అందరూ సాధికారతకు సంఘీభావం వ్యక్తం చేస్తూ కలిసికట్టుగా కేకును కట్ చేశారు. టైపిస్టులు శ్రీవాణి, కేశవర్ధినిలతో పాటు విజయ కుమారి, జయమ్మ, సుప్రజా, నాగజ్యోతిలు ప్రపంచ మహిళా దినోత్సవం, మహిళా సాధికారతపై వారి మనోభావాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగంతో పాటు క్రీడా రంగంలో కూడా ఉండాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని బ్రహ్మంసాగర్ క్రీడా మైదానంలో ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది, సచివాలయం సిబ్బందితో కలిసి క్రికెట్ పోటీల కార్యక్రమాన్ని ఎంపీడీఓ వెంగ మునిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడారంగం ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటారని, రోగాలకు దూరంగా ఉంటారని అన్నారు. ఉద్యోగాలతో పాటు క్రీడారంగంలో కూడ పాల్గొన్నాల న్నారు. అనంతరం బెస్ట్ బౌలర్‌గా మునికృష్ణ, ఉత్తమ బ్యాట్స్‌మన్ మరియు ఉత్తమ ఫీల్డర్ రాజేష్‌కుమార్ రాజు-జూనియర్ అసిస్టెంట్ ఎంపీడీఓ ఆఫీస్, ఉత్తమ ఫీల్డర్-సుబ్రమణ్యం, ఉత్తమ బ్యాట్స్‌మెన్- ప్రతాప్ (గొడ్లవీడు పంచాయతీ సెక్రటరీ, సుదర్శన్ రెడ్డి(వాలంటరీ), ఉత్తమ బ్యాట్స్‌మేన్ మరియు బౌలర్(ఆల్ రౌండర్)- మునికృష్ణ (జూనియర్ లైన్‌మేన్(సోమిరెడ్డిపల్లె), ఉత్తమ బౌలర్స్-ప్రవీన్ (సర్వేయర్), గురుమోహన్(వాలంటీర్). అనంతరం బహుమతుల ను అందచేసి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, జూనియర్ అసిస్టెంట్ రాజేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళా దివస్ రోజున మహిళకు రక్తదానం

విశాలాంధ్ర-కలసపాడు : కలసపాడు మండలం ముదిరెడ్డి పల్లె గ్రామనికి చెందిన సుభద్రకు పోరుమామిల్లలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు ఆపరేషన్ నిమిత్తమై హాస్పిటల్లో చేరగా హాస్పిటల్ వైద్య సిబ్బంది ఓ పాజిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలుపగా పేషెంట్ తాలూకా బంధుమిత్రులు రక్తంకోసం ప్రయత్నం చేయగా చివరి క్షణాల్లో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా ట్రస్ట్ వ్యవస్థాపకులు నాయబ్ రసూల్ స్పందించగా పోరుమామిళ్లకు చెందిన షేక్ అఖిల్‌చే ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా రక్తదానం చేపించారు. ఈ కార్యక్రమంలో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ రసూల్ ట్రస్ట్ సభ్యుడు అఖిల్, వీర నారాయణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మిట్స్ కళాశాల సి.ఎస్.టి విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని,మహిళ అనుకుంటే ఎంత పని అయినా, ఏ పని అయినా సాధిస్తుంది అని అన్నది. మహిళలు అన్ని రంగాలలో పోటీ పడుతూ విజయం సాధిస్తున్నారు అని తెలిపారు. ఆమె మాట్లాడుతూ వివక్ష వేధింపులు, సాధింపులున్నా, అవకాశాలు రాకపోయినా, అవమానాలు ఎదు రైనా మహిళలు వాటిని ధైర్యంగా ఎదు ర్కొని ముందుకు సాగాలన్నారు. స్త్రీ సమానత్వం, సాధికారతే సమాజ ప్రగతికి మూలమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గీత దేవి మాట్లాడుతూ ఇంటాబయట మహిళలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు సమాజంలో మహిళను గౌరవించడం, సమానత్వం, ప్రాధా న్యత ఇవ్వడంతోపాటు తగిన స్వేచ్ఛా స్వాతంత్రాలు కల్పిస్తే ప్రతిరోజు మహిళ దినోత్సవమే అవుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన కార్యక్రమాలలో బహుమతులను అందజేశారు.

జ్ఞాన అంబిక డిగ్రీ కళాశాలలో:

ఒక శిశువు తల్లి గర్భంలో పడినప్పటి నుండి ఆమె తనువు చాలించే వరకు ఎన్నో రకాలైన రక్షణ చట్టాలు మహిళలకు అనుకూలంగా ఉన్నాయని మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ మురళీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మదనపల్లికి చెందిన ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ శ్రీమతి లలితమ్మ ప్రముఖ సిరికల్చర్ సైంటిస్ట్ డాక్టర్ దీప ని ప్రిన్సిపల్ శ్రీమతి రమాదేవి సిబ ఘనంగా సన్మానించారు.

రాజు హై స్కూల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణ కేంద్రంలోని రాజు విద్యా సంస్థల హైస్కూల్ ప్రాంగణంలో సీఈవో మోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రఘు రామరాజు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ముందుగా మహిళా ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. మహిళ అంటే ఒక శక్తి అని పేర్కొన్నారు. అందుకే భూమాతను తల్లితో పోల్చారన్నారు. సహనానికి మారుపేరు మహిళని పేర్కొన్నారు. అనంతరం మిఠాయిలు పరస్పరం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు జ్యోతి, వాణి, గాయత్రి, ప్రీతి, నీలవేణి, ఫర్వాణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన వైసిపి విద్యార్థి విభాగం కోఆర్డినేటర్

విశాలాంధ్ర-పీలేరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రీజినల్ కోఆర్డినేటర్ సుంకర చక్రధర్(చక్రి) యువ ఎంపీ లోక్సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని కలిసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా సుంకర చక్రధర్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రీజినల్ కో-ఆర్డినేటర్ గా తనును నియమిస్తూ అలాగే సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా, అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం కోఆర్డినేటర్ గా ఉత్తర్వులు జారీ అయ్యాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తను అవిరాళంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, యువ ఎంపి మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డిలకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ మృతి పట్ల విచారణ జరిపించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లి:ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవం జరిగిన కొన్ని గంటలకే గర్భిణీ మృతి చెందటం పట్ల విచారణ జరిపించి, ప్రసవం సమయంలో గైనకాలజిస్ట్ లేకపోవడంపై జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ విచారణ జరిపించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రసవం జరిగే సమయంలో గైనకాలజిస్ట్ ఎందుకు అక్కడ లేదని ఆరోపించారు.ప్రభుత్వం నుంచి లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో లేకుండా కొంత మంది డాక్టర్లు ప్రైవేటు హాస్పిటల్స్ కే పరిమితం అయిపోయారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.నర్సులే డాక్టర్లుగా అవతారం ఎత్తడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. మరోవైపు ఏఎన్ఎమ్స్ కు,ఆశాలకు, అంగన్వాడీలకు ఆన్ లైన్ యాపులు పేరుతో పనిభారం పెట్టి మదర్ వర్క్ చేయలేక పోతున్నారని అన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండల మహిళా సమాఖ్య నందు ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు ఆట పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందచేయడం జరిగింది. అదేవిదంగా మండల సమాఖ్య పరిదిలో ఉత్తమ పనితీరు కనబరచిన గ్రామ సమాఖ్యలకు మరియు చిన్న సంఘాలకు మరియు సంఘమిత్రాలకు బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం లు లక్ష్మణ రెడ్డి, పురుషోత్తమ రెడ్డి, సీసీలు బాబు,రాఘవరెడ్డి,రామచంద్ర,రమేష్ మరియు నరసింహులు, మండల సమాఖ్య అధ్యక్షులు పర్వీన్ తాజ్,కవిత ఎకౌంటెంట్ గీతాంజలి, గ్రామ సమాఖ్య అధ్యక్షులు మరియు సంఘమిత్రాలు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమము మొత్తం ఎన్నికల కోడ్ కు లోబడి నిర్వహించడం జరిగిందని తెలిపారు.

జియాయుర్ రెహ్మాన్ భౌతిక కాయానికి నివాళులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం నాయబ్ సాబ్ వీధికి చెందిన జియాయుర్ రెహ్మాన్ విచక్రవాహనం లో తన ఫ్రెండ్స్ లతో కలిసి మల్లురమ్మ జాతరకు వెళుతుండగా మదనపల్లె రోడ్డు మార్గంలో ఇన్నోవా కారును ఢీ కొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు వైద్యం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే జియాయుర్ రెహ్మాన్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.వారి మృతేదహన్ని పోస్టుమార్టం తరలించారు .వారి కుటుంబ సభ్యుల ద్వారా విషయం తెలుసుకొన్న అన్నమయ్య జిల్లా మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్,కౌన్సిలర్ అన్నా సలీం లు అక్కడికి వెళ్లి వారి భౌతిక కాయానికి నివాళులర్పించారు.అనంతరం త్వరితగతిన పోస్టుమార్టం పనులు పూర్తి చేసి వారి భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించాలని వైద్యులకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి ఏ నిషార్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: షీ దివ్య యోగవిద్యాలయం లోఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక షీ దివ్య యోగ విద్యాలయం నందు షీ సంస్థ మరియు నటరాజ కళామందిర్ ముందస్తు మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించామని షీ సంస్థ అక్షరాలు డాక్టర్ పివిఎస్ లక్ష్మి నటరాజ్ కళామందిర్ వ్యవస్థాపకురాలు పాలగిరి హరిత కోఆర్డినేటర్ కవిత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగ,నృత్య మరియు ఆట,పాటలపోటీలు మరియు ప్రతిభ పురస్కారాలు అదేవిధంగా మహిళా మణులకు ఘన సత్కారాలు జరిగాయి.పీలేరు నందలి ప్రముఖ విద్యా సంస్థలైన వి ఎస్ ఎన్ సిద్దార్థ, అధినేత్రి మాధవి భువన విద్యాలయ,సాధన,ఏవిఆర్ పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయనీ బృందం మరియు సిబ్బంది పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు వీరికి షీ ఆధ్వర్యంలో ఐదు రకాల పోటీలను నిర్వహించారు పీలేరు వైస్ ఎంపీపీ హరిత వెంకటరమణ(పెద్దోడు) తోపాటుగా మరో 20 మంది మహిళమణులను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమ వ్యాఖ్యాతగా షీ సంస్థ న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు వ్యవహరించారు.

బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని తమ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియ, ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి కేక్ కట్ చేసి మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చర్యలు చేపట్టి బాలికా విద్యను ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులు ఆడ మగ తేడా లేకుండా పిల్లలిద్దరినీ సమానంగా చదివించాలన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలందరూ పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఈ పోటీ ప్రపంచంలో మహిళలు కూడా ప్రతి రంగంలోనూ ఉన్నత స్థానాల్లో నిలిచేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. మహిళా అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ప్రభుత్వ ప్రోత్సాహకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు ఏ సమస్య వచ్చినా భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమములో సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలి

జూనియర్ సివిల్ జడ్జ్ ఫైజున్నీసా

విశాలాంధ్ర-గాలివీడు: విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కె ఫైజున్నీసా పేర్కొన్నారు.బుధవారం గాలివీడు టౌన్ రవిచంద్ర పాఠశాల వార్షికోత్సవం సంబరాల్లో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిలో అంతర్నిహితంగా దాగివున్న నైపుణ్యాలను వెలికితీసి ప్రస్తుత పోటీ ప్రపంచంలో సఫలీకృతులయ్యేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దోహదపడాలని హితవు పలికారు.అనంతరం వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే భవిష్యత్తు కలదని విద్యార్థులకు సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు కనువిందు చేయగా,అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.ఈకార్యక్రమంలో రవిచంద్ర పాఠశాల యాజమాన్యం సైజు థామస్,షింటో ఇమ్మానియల్, గాలివీడు సర్పంచ్ లక్ష్మీదేవమ్మ,వైస్సార్సీపీ మండల మైనార్టీ నాయకులు ఎస్ ఖాదర్ మొహిద్దీన్, ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజంపేట పార్లమెంట్ ఇంచార్జి సాయిలోకేష్ అద్వర్యంలో బుధవారం కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు, రాజంపేట పార్లమెంట్ ఉపా ధ్యక్షులు వాక్చర్ల సుబ్బారావు, సీనియర్ నాయకులు చంగల్ రాజు తదితరులు శ్రీరాంనగర్, చింతంనగర్, రంగనాయకుల పేట, బాలానగర్ కాలనీ, ఓబనపల్లి, అరుంధతివాడ, హరిజనవాడ, బయనపల్లి, రెడ్డివారిపల్లి, గుండాలపల్లి తదితర ప్రాంతాల్లోని పట్టభద్రుల నివాసాలకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి బ్యాలెట్ నమూనా చూపించి విస్తృత ప్రచారం చేపట్టారు. సుబ్బారావు, గౌరీ కుమార్, సోమశేఖర్, బాపూజీ, సాంబశివ, శంకర్ రాజు, రామరాజు, ఆకాష్, విశ్వనాథ్ ప్రచారంలో పాల్గొన్నారు.

భూమిరెడ్డి గెలుపు తథ్యం:మందా శ్రీను

విశాలాంధ్ర -రాజంపేట: టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి గెలుపు తధ్యమని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు తెలియజేశారు. 13వ తేదీ జరగనున్న శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ప్రచారంలో టిడిపి దూకుడు పెంచింది. వార్డు అధ్యక్షులు ఎన్టీఆర్ కేశవ ఆధ్వర్యంలో బుధవారం 22 వార్డులోని నారపురెడ్డి పల్లె, బలిజపల్లి హరిజనవాడ లో టిడిపి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధికి ఓటు వేసి గెలిపించి మార్పును స్వాగతించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కొల్లి రెడ్డయ్య నాయుడు, మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ల చంద్రమౌళి, మిణుకు ఆదయ్య, యాంద్రాతి నాగేంద్ర పాల్గొన్నారు.

భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని మెజారిటీతో గెలిపించాలి

విశాలాంధ్ర - రామాపురం : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రామాపురం మండలం క్లస్టర్ ఇంచార్జి రామకృష్ణ గౌడ్ కోరారు. బుధవారం మండలంలోని చిట్లూరు నల్లగుట్టపల్లె గ్రామాల్లో రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశానుసారము ఓటర్లను అభ్యర్థించారు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు రావాలంటే పోరాడుతారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాంగోపాల్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తారు. పట్టభద్రులు మేధావులు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తెలుగు యువత అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి పాల్గొన్నారు.

మాల మహానాడు నూతన కమిటీ సభ్యులు ఎన్నిక

విశాలాంధ్ర-చిట్వేలి : మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుర్రం రామారావు ఆదేశాల మేరకు చిట్వేలి మండల పరిధిలోని వికలాంగుల ఆఫీస్ నందు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు లింగం నాగేశ్వరరావు చిట్వేలీ మండల అధ్యక్షులు జోరోపల్లి వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో చిట్వేలి మండలంలో నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని చిట్వేలి మాల మహానాడు ఐక్యవేదిక మండల ఉపాధ్యక్షులుగా తమీది పాటి శంకరయ్య ప్రధాన కార్యదర్శిగా లింగం నారాయణ, మండల కార్యదర్శిగా చంద్ర, యూత్ అధ్యక్షులుగా పర్లేపాటి పెంచలయ్య, యూత్ కార్యదర్శి జోరోపల్లి సంతోష్, నల్ల కిరణ్‌లను ఎన్నుకోవడం జరిగిందని మాల మహానాడు చిట్వేలి మండల అధ్యక్షులు జోరోపల్లి వెంకటసుబ్బయ్య తెలియజేశారు.

రాఘవేంద్రకి మద్దతు ఇవ్వండి:బిజెపి

విశాలాంధ్ర-నందలూరు : బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నందలూరు మండలంలో బిజెపి విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి ఎన్ రమేష్ నాయుడు, మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్‌లు మాట్లాడుతూ రాయలసీమ అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నదని శాసన మండలిలో స్థానిక సమస్యల పట్ల అవగాహన కలిగి గొంతెత్తి పోరాడగలిగే సత్తా ఉన్న వ్యక్తి యువకుడు విద్యావంతుడు న్యాయవాది ఆయన రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిన్న రాయుడు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పి పాపయ్య, బిజెపి నాయకులు షోయబ్, జీ.కే నాగరాజు ఆదినారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో సమన్వయంతో పని చేయాలి:సిపిఐ

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నియోజక వర్గంలోని సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. బుదవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్ లవద్ద జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా లో టిక్ చేసుకుంటూ, రాని ఓటర్లను పిలుచుకుని వచ్చి ఓటు వేయించాలన్నారు. దొంగ ఓట్లపై ప్రత్యేక నిఘా ఉంచి పోలింగ్ ఆఫీసర్ దృష్టికి తీసుకుపోయి అడ్డుకోవాలన్నారు. ఈసమావేశంలో సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు టి.రాధాకృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, ఎఐటియుసి ఏరియా కార్యదర్శి ఎం గంగాధర్,ఎపి అంగన్వాడీ అన్నమయ్య జిల్లా కో కన్వీనర్ సంద్యాల సరోజమ్మ, సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, పుల్లంపేట సిపిఐ మండల కార్యదర్శి రాజబోయిన సెల్వం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కనపడలేదని పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తి శవమై

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని మద్దిలేవుల ఈడిగ పల్లెకు చెందిన తుమ్మల వెంకటరమణ (74) నెల రోజులుగా కనిపించలేదని ఫిబ్రవరి నెల 14వ తేదీన మృతుని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే బుధవారం మధ్యాహ్నం మద్దిరేవులకు రెండు కిలోమీటర్ల దూరంలో ఏపుగా పెరిగిన గడ్డిలో శవమై గ్రామస్తులకు కనిపించాడనీ కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడు తుమ్మల వెంకటరమణ మతిస్థిమితి లేని వ్యక్తిని ఫిబ్రవరి 14వ తేదీన తెల్లవారుజామున ఇల్లు వదిలి వెళ్లిపోయారని కుటుంబ సభ్యులు అన్నిచోట్ల వెతికినా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వినోద్ కుమార్ కొన్ని రోజుల గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామస్తులు పనుల కోసం ఆ ప్రాంతానికి వెళ్లగా వెంకటరమణ వేసుకున్న దుస్తులను గుర్తిపట్టి శవం వెంకటరమణగా గుర్తించి కుటుంబ సభ్యులకి తెలియజేశారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలపగా పోలీసులు కుటుంబ సభ్యులు సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించి పోస్టార్టం చేసి శవాన్ని కుటుంబ సభ్యులకి అప్పగించారు.

వివాహ శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్‌ఏ

విశాలాంధ్ర- రామాపురం : రామాపురం మండలం నల్లగుట్టపల్లె బిసి కాలనీకి చెందిన బత్తల సుబ్బరాయుడు కుమారుడు శ్రీనివాసులు (మిలటరీ) వివాహ వేడుకల్లో ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాసన వెంకటరమణ వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రెటరీ సూరం వెంకట సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి, సత్యాయాదవ్, శ్రీధర్ రెడ్డి, చెన్నారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆత్మస్థైర్యమే ఆయుధం: ఏపీ మహిళా సమాఖ్య

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : సమాజంలో ఉన్న మహిళలకు ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యురాలు శ్రీకృష్ణవేణి పేర్కొన్నారు. బుధవారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమతా నగర్ కాలనీలో కోడూరు టౌన్‌లో పారిశుద్ధ్య కార్మికుల కాలనీ వద్ద, పగడాలపల్లిలో, లక్ష్మీ నగర్ తదితర ప్రాంతాలలో మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహిళ అంటే అబల కాదు సబల అని నిరూపించాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాలలో మహిళలకు సముచిత స్థానం కల్పించినప్పుడే దేశంలో తిరుగులేని శక్తిగా ముందుకెళతారన్నారు. సమాన హెూదా కోసమే కాదు సమాన గుర్తింపు కోసం పోరాడాలన్నారు. ఈ సమావేశంలో ఎపి మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎమ్మెల్సీ ప్రచారంలో వైస్సార్సీపీ నాయకులు

విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేల్ పంచాయతీలో ఓటరు మహాశయులను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా మన వెన్నపూస రవీంద్రా రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో చిట్వేల్ మండల ఇంచార్జి చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, వైస్సార్సీపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు మల్లిశెట్టి వెంకట రమణ, బసిరెడ్డి రమణారెడ్డి, లింగం లక్ష్మీకర్, రవి, సుబ్బరాయుడు, వైస్సార్సీపీ మండల యూత్ కన్వీనర్ నవీన్, గులాం బాషా, సచివాలయ కన్వీనర్ హజ్రత్, సుబ్రహ్మణ్యం భాస్కర్‌రెడ్డి, జయరాం రెడ్డి, సుధాకర్, కనకరాజు, కోడూరు రవి, అన్సర్‌భాష, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా వెల్లడించారు. బుధవారం సర్పంచ్ ఛాంబర్ లో ప్రత్యేకంగా మహిళలను దుశ్శాలువలు కప్పి కేక్ కట్ చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హబీబ్ భాష మాట్లాడుతూ అమ్మ, సోదరి, భార్యగా ఇంకా ఎన్నో రూపాల్లో ప్రేమను పంచుతుందని అదే మహిళల యొక్క సమ సమాజమని ఉద్ఘాటించారు. నవభారత నిర్మాణంలో సమ సమాజానికి మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.అలాగే మహిళలు విద్యాసామాజిక ఆర్థిక రంగా మహిళలు అభివృద్ధి సాధించాలని సర్పంచ్ అన్నారు.

ముక్కంటేశ్వరస్వామి రథోత్సవం

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని పూలపాడు పంచాయతీ నరసాపురం గ్రామంలో వెలిసిన ముక్కంటేశ్వం స్వామి తిరునాళ్లు భాగంగా బుధవారం స్వామివారి రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు సతి సమేతుడైన ముక్కంటేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసి భక్తులు కు తీర్థ ప్రసాదాలు అందించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్చుకున్నారు. మంగళవారం నుండి అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. రాత్రి స్వామి వారి కళ్యాణోత్సవం తీర్థప్రసాదాలు స్వామివారి ఊరేగింపు జరిగింది. బుధవారం స్వామివారి రథోత్సవంలో చెక్క భజనలు పిల్లనగ్రోవి భజనలు చేశారు.

భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మద్దతుగా

సుగవాసి ప్రసాద్ బాబు ప్రచారం

విశాలాంధ్ర- రాయచోట టౌన్:రాయచోటి పట్టణం మాసాపేట లో తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మద్దతుగా పట్టభద్రుల ఎలక్షన్స్ లో మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా స్థానిక టీడీపీ నాయకులతో కలిసి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సంధ్బంగా ప్రసాద్‌బాబు మసాపేటలో గల పట్టభద్రుల ఓట్లు ఉన్న ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దర్బార్ బాషా, సుగవాసి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ ఎస్పీ రాయుడు, షఫీ, అల్లాబాకష్, ట్రాక్టర్ పీరు,ఇనాయతుల్లా,సుగవాసి సత్య,సుగవాసి బలరాం,సుగవాసి సుబ్రమణ్యం,కొట్టే శేఖర్,జమాల్ ,ముత్తుకూరు రఫీ,సర్దార్,మన్నేరు రాజా,బోనంశెట్టి తిమ్మయ్య, కెసి ప్రసాద్, మన్నేరు రామాంజనేయులు,బడిశెట్టి రవి,వాకా వాసు, శంతన్,నాని, తదితరులు పాల్గొన్నారు.

ది కరూర్ వైశ్యా బ్యాంక్, రాజంపేట డోర్ నెం. 6/127, ఆర్ఎస్ రోడ్, రాజంపేట

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ తెలిపిన వ్యక్తి మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న వ్యవసాయ, వ్యవసాయేతర ఋణము తిరిగి చెల్లించలేదు. సదరు వ్యక్తికి అనేక పర్యాయములు నోటీసులు పంపినాము. సదరు నోటీసులు పంపినను ఖాతరు చేయనందున/ నోటీసు వారికి చేరక వాపసు వచ్చినందుకు నగలు విడిపించుకోలేక పోయిన వారి బకాయిలను రాబట్టుకొనుటకు బ్యాంకు నిబంధనలను అనుసరించి 24.03.2023 బ్యాంకు ఆవరణములో ఉదయం 11:30 ని॥లకు బహిరంగ వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

వ.నెం.	లోన్ నెం.	ఋణగ్రహీత పేరు, చిరునామా	నగల బరువు గ్రా.
1.	4818951000001345	సంగెం గంగాదేవి డోర్ నెం.3/263, తాటపాలెం అరవపల్లి, నందలూరు-516150,అన్నమయ్యజిల్లా.	81.9

గమనిక: వేలములో వచ్చిన దబ్బును జమ చేసిన తరువాత ఇంకా అప్పు ఉన్న యెడల కోర్టుద్వారా మిగిలిన అప్పువసూలు చేయబడును.

1. ఋణగ్రహీతలు ఈ ప్రకటనను చివరి నోటీసుగా భావించగలరు. 2.వేలములో పాల్గొనదలచిన వారు తమ ఫోటో మరియు అడ్రస్‌ను వేలము ముందుగానే బ్యాంకు సమర్పించవలెను. 3. వేలములో పాల్గొనదలచిన వారు రూ. 10,000/- ధరావతు సొమ్ము చెల్లించవలెను. 4. ఆభరణముల నాణ్యత మరియు పరిమాణములు బిడ్డింగ్‌లో పాల్గొన్నవారు మాత్రమే ధృవీకరించుకోగలరు.

5. వేలము పూర్తి అయిన వెంటనే పాడిన మొత్తముతో పాటు అమ్మకపు పన్నుకూడా చెల్లించవలెను.

6. ఎటువంటి నోటీసు లేకుండానే వేలం తేదీని మార్చుటగాని, వాయిదా వేయుటకు గాని, వినహాయించుటకు గాని, రద్దు చేయుటకు ఇతర షరతులు విధించుటకు గాని బ్యాంకుకు అధికారము కలదు. 7. వేలంలో కొన్న నగలపై తదుపరి వచ్చు ఆక్షేపణలకు బ్యాంకువారు బాధ్యత వహించరు.

స్థలం: రాజంపేట,
తేది: 08.03.2023.

ఇట్లు,
బ్రాంచి మేనేజరు

అలంకారప్రాయంగా ఎస్‌బిఐ ఎటిఎం -అవస్థలు పడుతున్న వినియోగదారులు

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని ఎస్ బిఐ ఎటిఎం అలంకారప్రాయంగా దర్శనమిస్తోంది.గత నెలరోజులుగా వినియోగదారులు నగదు విత్ డ్రా కోసం ఎటిఎం కు వెళితే అందులో నగదు వుండటం లేదు.ఇంకో మిషన్ అయితే కనీసం తెరపై డిస్ ప్లే కూడా కనిపంచడం లేదు.అత్యవసరంగా నగదు కోసం ఎప్పుడు వెళ్లినా 'నో క్యాష్' 'ఔట్ ఆఫ్ సర్వీస్' 'నాట్ వర్కింగ్' అనే వ్యాఖ్యలు ఎటిఎం తెరమీద దర్శనమివ్వడంతో ఉత్త చేతులతో వుసూరుమంటూ వినియోగదారులు నిరాశతో వెనుదిరిగుతున్నారు.ఎస్ బిఐ బ్యాంకు కు కూతవేటు దూరంలో ఎటిఎం వున్నప్పటికీ క్యాష్ అయిపోయిన వెంటనే నగదు పెట్టడానికి బ్యాంకు అధికారులు నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంభదిత అధికారులు స్పందించి ఎటిఎం సేవలను క్రమబద్దీకరించాలని కోరుతున్నారు.

భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - కమలాపురం : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు నగరంలోని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా తెలుగుదేశం నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి నాయకులతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి నగర పరిధిలోని అమార్సాల విధి, గిడ్డంగి వీధి, పాత కచేరి వీధి, దర్గా స్ట్రీట్, పాత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం దర్గా వీధి సొసైటీ కాలనీ అయ్యప్ప గుడి బిడి కాలిని 19.20వ బూత్‌లలో పలు వార్డులలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి పట్టభద్రుల ఓటర్లను మీ మొదటి ప్రాధాన్యత వేటు(1) భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రాఘవరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ అబ్దుల్ నబీ, రాముని రెడ్డి జస్వంత్ శ్రీనివాసులు రెడ్డి రెడ్డయ్య దామోదర్ రెడ్డి కదరయ్య షావుల్ 13 వ వార్డు కౌన్సిలర్ రాఫి అసదుల్లా పుత్తా శ్రీనివాసులు రెడ్డి, ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి కాపు ప్రచార నాయకుడు దాది రామయ్య, రైతు సంఘం అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ రాయల్, మండ్ల శ్రీనివాసులు, జస్వంత్, ఆకేపాటి రమణ,మహేష్,ఐటీడీపి నరసింహ, సూరి బాబు దేవా, రాజేష్ యాదవ్ టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ ఆవరణంలో ఘనంగా మహిళల దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - కమలాపురం : మండలంలోని నల్ల లింగాయపల్లిలోని సచివాలయ ఆవరణంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు సర్పంచ్ ఏనుగ హైమావతి ఏర్పాటు చేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేయడానికి స్థానిక భారతి సిమెంట్ పరిశ్రమ సియంఓ సాయిరమేష్ శర్మ, చీఫ్ మేనేజర్ భార్గవ్ రెడ్డి, జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాయపాలెంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-చిట్వేలి : తిమ్మయపలెంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వం మన ప్రగతికి మూలం అందుకే ఐక్యరాజ్యసమితి మార్చి 8వ తేదీన ప్రత్యేక అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహిస్తుంది. స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవనం లేదు. ఒక స్త్రీ తల్లిగా లాలిస్తుంది చెల్లిగా తోడు ఉంటుంది భార్యగా బాగోగులు చూస్తుంది కుటుంబ భారాన్ని మోస్తుంది. సర్వం త్యాగం చేస్తుంది. అయినప్పటికీ స్త్రీలను మగవారితో సమానంగా ఈ సమాజం చూడదు సమాజంలో అన్ని మారుతున్నాయి.మహిళల పట్ల మగవారి ఆలోచన ధోరణి తప్పు ఒక తండ్రి తన కూతుర్ని తన కొడుకుతో సమానంగా చదివించి పెంచకపోతే ఒక అన్న తనతో సమానంగా తన చెల్లిని కూడా చదివించాలని కోరుకోకపోతే ఒక భర్త తన భార్య కూడా తనతో సమానం అని అనుకోకపోతే మన సమాజం ఎలా మెరుగుపడుతుంది. యాత్ర నార్వేస్తూ పూజ్యంతే రమంతే తత్ర దేవత అంటే ఎక్కడ స్త్రీలు పూజలు అందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని అర్థం స్త్రీ దేవతగా పూజించకపోయిన పర్వాలేదు కానీ స్త్రీ కూడా పురుషలతో సమానమని నిజాన్ని గ్రహిస్తే చాలు కానీ నేటి సమాజంలో కొందరు మహిళలు ఆత్మగౌరవంతో స్వసక్తితో ఎన్నో ఉన్నత శిఖరాలను చేరుకొని స్త్రీ శక్తి అంటే ఏంటో ప్రపంచానికి తెలియజేస్తున్నారు. సృష్టికి ప్రతి సృష్టిని ఇచ్చి సమాజానికి మార్గ నిర్దేశనం చేసే ఓ మహిళా నీకు వందనం. ఈ కార్యక్రమంలో జ్యోతి, దేవి,శైలజ,సుబ్బమ్మ, కృష్ణవేణి, నీరజ తదితర మహిళలు పాల్గొన్నారు.

రాఘవేంద్రతోనే రాయలసీమ అభివృద్ధి సాధ్యం: పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నీ రంగాల్లో వెనుక బడిన రాయలసీమ అభివృద్ధి కోసం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర కు మద్దతు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని పలు మండలాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు రాష్ట్ర కార్యదర్శి ఎన్ రమేష్ నాయుడు మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ రాయలసీమ అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నదని శాసనమండలిలో స్థానిక సమస్యల పట్ల అవగాహన కలిగి గొంతెత్తి పోరాడగలిగే సత్తా ఉన్న వ్యక్తి యువకుడు విద్యావంతుడు న్యాయవాది ఆయన రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిన్న రాయుడు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పి పాపయ్య, బిజెపి నాయకులు షోయబ్, జీ.కే నాగరాజు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు: డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : డాక్టర్ ఎస్‌వివి ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని వైష్ణవి పాఠశాల నందు బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ప్రముఖ సర్జన్ ఎస్ కళ్యాణ చక్రవర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుండి పుట్టుకొచ్చిందని దీనిని ఐక్యరాజ్యసమితి 1980వ సంవత్సరంలో గుర్తించి నిర్వహించడం జరిగిందన్నారు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు అసలు సృష్టి లేదు అన్నారు. ఇంట్లోనూ వృత్తిలోనూ రాజకీయాలలో ఒకప్పుడు వెనుకబాటు తనం ఉండేదని ఇప్పుడు అన్ని రంగాలలో మగవారికి సమానంగా ముందుకు వస్తున్నారని అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శారదమ్మ, మాజీ ఎంపీపీ ఈశ్వరమ్మ, ఓఎల్ఎఫ్ హెచ్‌యం ఆరోగ్యరాణి, డాక్టర్ నాగలక్ష్మి పాఠశాల కరస్పాండెంట్ కళ్యాణి తదితర మహిళలకు శాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం నందు కరస్పాండెంట్ రామకృష్ణ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తాహసీల్దార్



విశాలాంధ్ర-అట్లూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ యొక్క గొప్పతనాన్ని అట్లూరు తాహసీల్దార్ శ్రీవాణి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూమహిళ అంటే ప్రేమ, త్యాగం, ఓర్పు ఈ మూడే కాదని కుటుంబ సభ్యులపై స్త్రీమూర్తి చూపించే ప్రేమ ఎలా ఉంటుందంటే కాటికిపోయేంత వరకు కడవరకు ప్రేమిస్తూనే ఉంటుందని అంత స్వచ్ఛమైన బలమైన ప్రేమ స్త్రీదేనన్నారు. స్త్రీ మనకు జన్మనివ్వడమే కాదు జన్మాంతం మన సంతోషం కోసం త్యాగం చేసేది స్త్రీ అని తన ప్రాణాన్ని పణంగా పెట్టి ఇంకొక జీవికి ప్రాణం పోసేది స్త్రీ అని 9నెలలు అష్టకష్టాలు పడి తన ఆరోగ్యం, అందాన్ని చివరకు ప్రాణాలు త్యాగం చేసేది కూడా స్త్రీ అన్నారు. కుటుంబం కోసం వారి అవసరాల కోసం వెట్టిచాకిరి చేస్తూ ఏ సుఖం ఆశించకుండా సరైన దుస్తులు, తిండి కూడా లేకుండా ఓర్పుతో కష్టాలను స్త్రీ అధిగమిస్తూ వస్తుందన్నారు. సమస్యలు వచ్చినప్పుడు ధైర్యం తోడ్పాటు ఇస్తుందని తల్లి సహకారంతోనే నేను కూడా ఈ స్థితిలో తాహసీల్దార్‌గా పదిమందికి సేవలందిచే స్థాయిలో ఉన్నానన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : మహిళల్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం వెలుగు ఆఫీస్ నందు బుధవారం ఉదయం 10 గంటలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంకి మండల సమైక్య అధ్యక్షురాలు అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశంలో స్వయం సహాయక సంఘాల్లో ఉన్నటువంటి మహిళలు సంఘాల్లోకి రాక మునుపు ఎలా ఉన్నారు ఇప్పుడు ఎలా అభివృద్ధి చెందారు, అదేవిధంగా ప్రభుత్వాలు మహిళల కొరకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ అనేక ప్రోత్సాహకాలతో ముందుకు తీసుకెళుతున్న విషయాలు గుర్తు చేసుకోవడం జరిగింది. అనంతరం మండల సమైక్య అధ్యక్షురాలని శాలువా పూలమాలతో సభ్యులందరూ సన్మానించడం జరిగింది. ఈ సమావేశానికి ఏపీఎం, సీసీలు, మహిళా వివోఏలు, మండల సమాఖ్య అకౌంటెంట్, మండల సమైక్య సభ్యులు మరియు జెడ్ బి ఎన్ ఎఫ్ మాస్టర్ ట్రైనర్ కాంతమ్మ హాజరయ్యారు.

ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఘనంగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి.తొలుత దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి,శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకీయా ఖానం తదితర మహిళా ప్రజా ప్రతినిధులు కేక్ కట్ చేశారు.ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ని మహిళా ప్రజా ప్రతినిధులు దుస్సాలువలుతో సత్కరించి, అభినందనలు తెలిపారు.

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో తిరుగులేని నాయకత్వాన్ని పోషిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారన్నారు.

మహిళలకు అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుంది:

మహిళలకు అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకీయా ఖానం అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు ఒక బిడ్డగా,అన్నగా, తమ్ముడిగా సీఎం జగన్ ఉంటూ వారి సంక్షేమం, అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. నామినేటెడ్ పదవుల్లో కూడా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.జగన్ పాలనలో రాష్ట్ర మహిళలకు రక్షణ ఉందన్నారు.మహిళలను ఉద్యోగ, రాజకీయ,అధికారం లలో భాగస్వామ్యులను చేయడం జరుగుతోందన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే సీఎం జగన్ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సాధారణ మైనారిటీ మహిళ అయిన తనను శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ గా చేయడం జరిగిందన్నారు. మైనారిటీలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలి వరకు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగుతోందన్నారు. అర్హతే ఆధారంగా , పారదర్శకంగా సంక్షేమ పథకాలను సీఎం జగన్ అందిస్తుండడం ఒక చరిత్ర అని అన్నారు.విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ లో రూ 13 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎం ఓ యు లు జరగడం ఒక రికార్డు అని అన్నారు. అనంతరం భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్, కౌన్సిలర్ పోలంరెడ్డి విజయ మాట్లాడుతూ మహిళలకు రాష్ట్ర స్థాయిలో సీఎం జగన్ తోడుగా ఉన్నారని,నియోజక వర్గంలోని అక్క చెల్లెమ్మల కష్ట సుఖాలలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఒక అన్న తమ్ముడిగా, కుటుంభ సభ్యుడిగా బాధ్యతగా ,తోడుగా ఉన్నారన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి సీఎం జగన్ ఎన్నో పథకాలును అందిస్తున్నార న్నారు. అనంతరం వైఎస్ఆర్ సిపి మహిళా రీజనల్ కో ఆర్డినేటర్ మహితా ఆనంద్ మాట్లాడుతూ పురుషులకు ధీటుగా మహిళలను జగన్ ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తోందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు, విలువ లభిస్తుందన్నారు. అనంతరం కలకడ ఎంపిపి శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 జెడ్ పి చైర్మన్ స్థానాల్లో 7 స్థానాలను మహిళలకు, 26 వైస్ చైర్మన్ స్థానాలలో 16 స్థానాలును మహిళలకు కేటాయించిన చరిత్ర సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో హోం మంత్రి, డిప్యూటీ సీఎం, శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ తదితర ఉన్నతమైన పదవులును సీఎం జగనన్న కేటాయించడం చారిత్రాత్మక మన్నారు. నామినేటెడ్ పదవుల్లోనూ, కాంట్రాక్ట్ పనుల్లోనూ యాభై శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. సీఎం జగన్ రూపొందించిన దిశ చట్టం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుంద న్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి అందులో1.30 లక్షల శాశ్విత ఉద్యోగాలును కల్పించడమే కాకుండా అందులో కూడా యాభై శాతం మహిళలకు కల్పించడం , వాలంటరీ వ్యవస్థలో కూడా 59 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించారన్నారు. రాష్ట్రంలో మహిళలకు అందిస్తున్న పథకాలు దేశంలో ఎక్కడా అమలు కాలేదన్నారు. అనంతరం కౌన్సిలర్ సుగవాసి పద్మావతి మాట్లాడుతూ జగన్ పాలనలో మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పించా రన్నారు. అనంతరం కౌన్సిలర్ ఆయేషా మాట్లాడుతూ ఆదర్శంగా, పారదర్శకంగా జగన్ పాలన సాగుతోందన్నారు. అనంతరం కౌన్సిలర్ జానం రాధ మాట్లాడుతూ మహిళా పక్షపాతి సీఎం జగన్ అని అన్నారు.

జయహో జగన్ అన్న నినాదంతో మార్మోగిన కార్యాలయం:

జై జగన్, జయహో జగన్ అన్న నినాదాలతో వైఎస్ఆర్ సిపి కార్యాలయం హోరెత్తింది. రాజకీయ, ఆర్థిక, సామాజిక తదితర అన్ని రంగాలలో జగన్ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అనిర్వచనీయమని, సీఎం జగనన్న మేలు మరువలేమంటూ మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళలు పెద్దఎత్తున నినదించారు. రైల్వే కోడూరు జెడ్ పి టి సి రత్నమ్మ, రాయచోటి మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు ఆయేషా , మసీహ, మహెజబిన్, పట్టణ మహిళా అధ్యక్షురాలు నాజరీన్, మురికినాటి లక్ష్మీదేవి,కో ఆప్షన్ సభ్యురాలు మైమూన్ తదితర మహిళా ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,గాలివీడు ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి,వైఎస్ఆర్ సిపి మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్,మైనారిటీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాష, ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీంద్ర యాదవ్, అన్నా సలీం,ఇర్ఫాన్, హజరత్ ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం వైసీపీ అభ్యర్థులను గెలిపించాలి : ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర - పీలేరు : రాష్ట్ర అభివృద్ధి కోసం పట్టబద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం వాల్మీకిపురంలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రులను కలిసి వైసీపీ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి , ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థి పర్వత చంద్రశేఖర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో ఓటర్లందరూ విద్యాధికులు కావడంతో రాష్ట్ర అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదరించాలని , విద్యా, వైద్య , వ్యవసాయ రంగాల అభివృద్ధికి , పేద వర్గాల సంక్షేమానికి పరితపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను అఖండ ఆధిక్యతతో గెలిపించి అభివృద్ధికి చేయూత అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చింతల శివానందరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ నీళ్ల భాస్కర్, ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, మైనారిటీ నాయకుడు అబ్దుల్ కలీమ్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు, మండల గృహసారదుల కన్వీనర్ వెంకటరమణ , నాయకులు రవీంద్రారెడ్డి, రవి, రమేష్,సైపుల్లా, చలపతి , సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహకానికి సిద్ధం కండి

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నానాయుడు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. అధినేత చంద్రబాబు ఆదేశం ఇదన్నారు. మన అభ్యర్థులను గెలిపించుకుంటేనే మనకు మాట్లాడే హక్కు ఉంటుందన్నారు. ఇవి చాలా ప్రాధాన్యత కలిగిన ఎన్నికలన్నారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సునాయాసంగా గెలవగలుగుతామన్నారు. పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ అభ్యర్థి రాంగొపాల్ రెడ్డి అందరికి అందుబాటులో ఉండే వ్యక్తి అన్నారు. అందరి కంటే ముందుగానే అభ్యర్థిగా ప్రకటించడంతో గెలుపొందే అవకాశాలున్నాయన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా సిఎం వైఎస్ జగన్ సొంత నియోజకవర్గం నుంచి బిటెక్ రవి గెలిచాడన్నారు. ఈ ఎన్నికల్లోను పులివెందుల నుంచే అభ్యర్థిగా రాంగోపాల్ ను నిలబెట్టామన్నారు. రాంగొపాల్ గెలుపు మార్పుకు నాందన్నారు. సిఎం వైఎస్ జగన్ చాలా జిమిక్కులు చేస్తున్నాడన్నారు. ఉద్యోగ సంఘాలతో సమావేశం పెట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఓటు వేస్తే తరువాత మోసం చెస్తాడన్నారు. అన్ని వర్గాలు వ్యతిరేకతతో ఉన్నారన్నారు. తిరుపతిలో 30 వేల ఓట్లు దొంగ ఓట్లు గుర్తించారు...ఈ ఎన్నికల్లో తప్పక గెలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, పుత్త నరసింహారెడ్డి, బీద రవిచంద్ర, గంట నరహరి, అమీర్ బాబు, ఎమ్మెల్సీ బీటెక్ రవి, రమేష్ కుమార్ రెడ్డి, ఆలంఖాన్‌పల్లి, లక్ష్మిరెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్వేతా రెడ్డి, ముత్యాల చెంగ్రాయుడు, విశ్వనాథ నాయుడు, గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, పీరయ్య, జిలాన్, శివకొండ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళలు న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-నందలూరు :: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న నేపథ్యంలో న్యాయవిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చైర్మన్, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ, నందలూరు మరియు నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కే.లత అన్నారు. మండలంలోని అరవపల్లెలోని షాది ఖానా నందు బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ కె.లతా మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ ప్రాధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్, జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న న్యాయ విజ్ఞాన సదస్సులో సైబర్ క్రైమ్స్ అగైనెస్ట్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ అనే అంశంపై న్యాయమూర్తి మాట్లాడుతూ ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ అధికంగా వాడడం వల్ల మహిళలు ఎలాంటి నేరాలను ఆహ్వానిస్తున్నారని ఉదాహరణలతో వివరించారు. మహిళలు వారి కుటుంబానికి, వారు పనిచేసే సంస్థకి, సమాజానికి ఎంత ప్రాముఖ్యమో క్లారిటీ కావాలని, ఏమి చెయాలి, ఏమి చేయకూడదు అని తెలుసుకోవాలని తెలియచేసారు. మహిళలు ఆకర్షణకులోనై, అత్యాశకు లోనై లేదా తెలిసి తెలియక, తెలియని వారితో చాటింగ్ చేసి నేరాలను ఆహ్వానిస్తారని తెలియజేశారు. మనిషి జీవితంలో టెక్నాలజీని దుర్వినియోగం చేస్తే వచ్చే నష్టాలను వివరించారు. మహిళలకు ఉన్న స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని సద్వినియోగం రుచుకుని ఎంతవరకు న్యాయం చేస్తున్నారో ప్రతి మహిళ ఆలోచించాలన్నారు. ఎందరి త్యాగఫలము ఈ రోజు మహిళలు ఇంత స్వేచ్ఛగా ఉన్నారని, మహిళలు కాలు పెట్టని రంగం ఏది లేదని, భూగర్భం నుండి అంతరిక్షం వరకు గల అన్ని రంగాల్లో మహిళలు పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నాల్సా థీమ్ సాంగ్ మరియు ఉమెన్ కమిషన్ వీడియో ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. అనంతరం ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసీల్దారు ఎస్.ఉదయ్ శంకర్ రాజు, మన్నూరు సిఐ కే. పుల్లయ్య, న్యాయ వాదులు డి.నరసింహులు, సి.హెచ్.ఆనంద్ కుమార్, ఎస్.మహ మ్మద్ అలీ, ఏ.వి సుబ్రహ్మణ్యం, జి. సుబ్బరామయ్య, నూర్ మహమ్మద్, కోర్టు సిబ్బంది, ఎం ఎల్ ఎస్ సి సిబ్బంది, పి ఎల్ వీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కమలాపురం : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సిఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ అండ్ పీజీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆ కళాశాల ఘనంగా ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ సివి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మహిళలు అనేక రంగాల్లో విజయం సాధిస్తున్నారని అయితే అక్కడక్కడ కొన్ని దుస్సంఘటనలు జరుగుతుండడం బాధాకరం అన్నారు. మహిళలు చైతన్యవంతమైన ఆలోచనలను పెంపొందించుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపల్ డా.పల్లాకృష్ణ మాట్లాడుతూ సృష్టిలో తొలి దైవం, గురువు అమ్మ అని, అమ్మ తర్వాత భార్య చక్కటి దిక్సూచిగా భర్త విజయంలో భాగస్వామ్యం అవుతుంది అన్నారు. అంతకుముందే కళాశాల ఆడిటోరియంలో సీనియర్ అధ్యాపకురాలకు యం.ప్రవల్లిక, టీ.ప్రవల్లిక, ఐ.శ్రీవాణి, పి.వి.పావని, వై. సీతామహాలక్ష్మిలను సివి రాజగోపాల్‌రెడ్డి, పల్లా కృష్ణ ఘనంగా శాలువాలతో పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - కమలాపురం : మహిళా దినోత్సవం పునస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్ వలయ అధికారి పి. సత్తిబాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులతో ర్యాలీ స్థానిక క్రాస్ రోడ్డు వరకు కొవ్వొత్తుల ప్రదర్శనతో ర్యాలీ విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా కమలాపురం వలయ అధికారి పి. సత్తిబాబు మాట్లాడుతూ మహిళల హక్కుల వారి రక్షణ కొరకు పోలీస్ వారు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులు గురువులు చూపిన క్రమశిక్షణ మార్గంలో విద్యార్థులు తప్పనిసరిగా నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు అవగాహన

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : స్థానిక కస్తూరీబా గాంధీ బాలికల పాఠశాల యందు ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు శారీరక ఎదుగుదల గురించి రుతుక్రమం గురించి ఆ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఓఎల్ఎఫ్ ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ఆరోగ్య రాణి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ విశిష్టత గురించి వివరించారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు ప్రాముఖ్యత ఉంటుందని అది ఇంకా పెరగాల్సిన ఆవశ్యకత ఉందని, అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. డాక్టర్ మౌనిక రెడ్డి ఎంటిఎఫ్ నిర్వాహకురాలు ప్రజ్వాలా రెడ్డి మాట్లాడుతూ పీరియడ్స్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్‌సిఐఎన్ సంస్థ నిర్వాహకులు చిత్తా థామస్‌రెడ్డి డాక్టర్ గీత ఏరువా సహకారంతో ప్రతి విద్యార్థినికి రుతుక్రమముపై కామిక్స్ పుస్తకాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఏఎన్ఎం పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి గెలుపుకు ప్రచారం

విశాలాంధ్ర-అట్లూరు : ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా అట్లూరు మండలంలోని కమలకూరు, మన్యంవారిపల్లె, మాడపూరు తదితర గ్రామాల్లో మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య, గోపిరెడ్డి స్కూల్ కరస్పాండెంట్ పొన్నపోలు బ్రహ్మానందరెడ్డి, మన్యంవారిపల్లె ఉప సర్పంచ్ మల్లికార్జునరెడ్డిలు పట్టభద్రుల ఓట్ల కోసం వైసీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డిల కోసం జోరుగా ప్రచారం నిర్వహించారు.

ఘనంగా ముగిసిన నీలకంఠరావుపేట ఉరుసు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలో నీలకంఠరావుపేట దర్గాలో మంగళవారం రాత్రి జెండా మేరమని ఉరుసు అత్యంత వైభవంగా ముగిసింది. జెండా మెరమణి ఉరుసులో భక్తులు తన కోరికల కొద్ది వివిధ చుట్టుపక్కల గ్రామాల నుంచి 70-80 అడుగుల పొడవు గల వెదురు బొంగు తో చివరిన జెండాను ఏర్పాటుచేసి ఊరేగింపుగా బాణా సంచాలతో దర్గాకు చేరుకొని తన మొక్కులను తీర్చుకున్నారు. ఈ దర్గా వరుసతో రాష్ట్రంలోని నెల మూలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుకొని తిలకించారు. ముఖ్యంగా ఉరుసులో బెంగళూరు బాంబే తదితర ప్రాంతాల నుంచి వచ్చిన కావాలి గాయకులు ఉరుసుకు వచ్చిన ప్రజలను తన గానామృతాలతో పరవశింప చేశారు. వచ్చిన భక్తులకు సౌకర్యంగా వివిధ రకాలైన అంగళ్లు సంకూర్చారు దర్బార్ సాయి నగరంలోని సాయిబాబా గుడిలో కొబ్బరికాయలు కొట్టి భక్తులు ముక్కులు చెల్లించుకున్నారు. ఉరుసు కార్యక్రమం సక్రమంగా జరిగేటట్లు కమిటీ సభ్యులు అయోబలి ఖాన్ జాకీర్ హుస్సేన్ నియంతుల్లా మహబూబ్ బాషా జావేద్ జాకీర్ ఖలీప్ జాఫర్ మత పెద్దలు పాల్గొన్నారు.

పట్టభద్రులను ఓటు హడిగే హక్కు వైసీపీకి లేదు

విశాలాంధ్ర-నందలూరు :: పట్టభద్రులను ఓటు అడిగే హక్కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లేదని మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరు వేణుగోపాల్‌లు అన్నారు. బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నందలూరు మండలంలోని చెన్నై గారి పల్లి, చింతలకుంట, లేబాకు, గట్టుమీద పల్లి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేక రకాలుగా నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగస్తులకు కనీసం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు రాష్ట్రంలో ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. ఉన్న పరిశ్రమలు వైకాపా నాయకుల కమిషనర్ కక్కుర్తి పడి ఉన్న పరిశ్రమలను వైకాపా నాయకులు వెళ్ళగొట్టారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మీ ప్రధమ ఓటును వేసి అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి గర్వం తగ్గుతదన్నారు. నిరంకుశ పాలన పోవాలంటే పట్టభద్రులందరూ ఆలోచించాలన్నారు. పట్టభద్రుల దగ్గర్నుండి మంచి స్పందన వస్తుందని కచ్చితంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మా ప్రధమ ఓటు వేస్తామని పట్టభద్రులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి తిరుపతయ్య బీసీ సెల్ పార్లమెంట్ కార్యనిర్వాహ కార్యదర్శి చుక్కా యానాది, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, నాయకులు గౌస్ బాగ్, కుమార్, వెంకటసుబ్బయ్య, వెంకటరమణ, పెద్ద వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి పట్టణంలోని కదిరి రోడ్డులో బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఘటనపై ఒకటో పట్టణ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక నీరుగట్టుపల్లి బాబుకాలనీలో కాపురం ఉంటున్న రెడ్డిశేఖర్ కుమారుడు జీవన్ ప్రకాష్ అలియాస్ నాని(23) పీడీఎస్ బియ్యం వాహనం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం బైకులో ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు సొంత పనిపై వచ్చాడు. పని ముగించుకుని తిరిగి ఇంటికి బైకులో వెళు ండగా మార్గమధ్యంలోని కదిరి రోడ్డు మసీదు కాంప్లెక్స్ వద్ద రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి బాధితున్ని చికిత్స నిమిత్తం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు చెప్పడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటనపై ఒకటవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అచ్చెన్నాయుడును కలిసిన సీపీఐ బృందం



విశాలాంధ్ర-కడప రూరల్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి పోతుల నాగరాజుకు మద్దతు కోరుతూ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుని సిపిఐ ప్రతినిధి బృందం కలిసింది. ఈనెల 13న జరగనున్న రాయలసీమ పశ్చిమ ఉపాధ్యాయ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు, పట్టభద్రుల నియోజకవర్గానికి పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు రెండవ ప్రాధాన్యత ఓటు పరస్పరం మద్దతు తెలిపారు. బుధవారం స్థానిక బచ్చుంపల్లె బైపాస్ వద్ద ఉన్న డిఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరుగు టిడిపి సమావేశానికి హాజరైన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడును సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, కార్యవర్గ సభ్యులు ఎల్.నాగ సుబ్బారెడ్డి, కె.ఆంజనేయులు, పి.చంద్రశేఖర్, కేసీ బాదుల్లా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు కలిసి మద్దతు కోరగా సానుకూలంగా స్పందిస్తూ త్వరలో ప్రకటన చేస్తామని చెప్పారని చెప్పారన్నారు.